News Daily
ఎడిటర్ :
B. ఉపేందర్
cknews7484@gmail.com
Visit in : www.cknewstv.in

# CK NEWS
చంద్రకాంత్
తెలుగు దినపత్రిక

Website cknewstv.in

సంపుటి : 04 | సంచిక :360 | ఖమ్మం | సోమవారం ఫిబ్రవరి 9, 2026 | CK NEWS | పేజీలు : 08

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Warangal, Mahabubnagar. Rangareddy, Medak, Adilabad



## రూ.45,28,822 కోట్ల దిగుమతులిక సులభం

### పీయూష్ గోయల్ వెల్లడి

దిల్లీ: కొత్త వాణిజ్య ఒప్పందం ద్వారా అమెరికా నుంచి వచ్చే ఐదేళ్లలో రూ.45,28,822 కోట్ల దిగుమతులు చేసుకోవడం సులభమవుతుందని కేంద్ర వాణిజ్యం, పరిశ్రమలశాఖ మంత్రి పీయూష్ గోయల్ తెలిపారు. ఈ పరిమాణం సరిపోదని, రూ.271.73 లక్షల

- మిగతా 2లో...



## కమ్యూనిస్టుల భావజాలమే విధ్వంసకరం

### దాన్ని దేశం త్వరగా వదిలించుకోవాలి: అమిత్‌షా

భద్రతను దృష్టిలో ఉంచుకుని వ్యూహాలు రూపొందించడం, మౌలికవసతుల కల్పన, మావోయిస్టుల ఆర్థిక మూలాలను దెబ్బకొట్టడం తదితర చర్యలతో వామపక్ష తీవ్రవాదం నడ్డి విరిచామని కేంద్ర హోంమంత్రి అమిత్ షా అన్నారు. ముందుగా

- మిగతా 2లో...




# సాక్ష్యాలన్నీ సేఫ్

### ఫోరెన్సిక్ ల్యాబ్ అగ్నిప్రమాదంపై తప్పుడు ప్రచారాలు నమ్మొద్దు

### ఫోన్ ట్యాపింగ్ కేసులోని ఆధారాలను రిట్రీవ్ చేస్తున్నం

- ఓటుకు నోటు కేసు యథావిధిగా నడుస్తోంది
- మెటీరియల్స్ అన్ని ఇప్పటికే కోర్టుకు సమర్పించాం
- ప్రమాద సమయంలో ఆఫీసులో ఎవరెవరున్నారన్న దానిపై ఆరా తీస్తున్నం
- ఎఫ్ఎస్ఎల్ డైరెక్టర్ శిఖా గోయల్

2లో..

## ఫోరెన్సిక్ ల్యాబ్ ఘటనపై జ్యుడీషియల్ విచారణ జరపాలి

- ఫోరెన్సిక్ ల్యాబ్‌లో అగ్నిప్రమాదం సీఎం రేవంత్ రెడ్డి పన్నిన కుట్రేనని కేటీఆర్ ఆరోపణ
- 'ఓటుకు నోటు' కేసు సాక్ష్యాలను నాశనం చేసేందుకే ఈ ఘటన అన్నారు
- ప్రమాదంపై రిటైర్డ్ జడ్జితో న్యాయ విచారణ జరిపించాలని డిమాండ్
- వేలాది క్రిమినల్ కేసులకు సంబంధించిన కీలక ఆధారాలు కాలిపోయాయని ఆందోళన

2లో..



## బీఆర్ఎస్, బీజేపీ రెండు పార్టీలూ ఒక్కటే



- ఫోన్ ట్యాపింగ్‌తో బీఆర్ఎస్ బ్లాక్‌మెయిల్ రాజకీయాలు చేసిందన్న సీఎం రేవంత్
- వేల కోట్లు సంపాదించిన కేసీఆర్ పేదలకు ఇళ్లు కట్టలేదన్న విమర్శ
- కాళేశ్వరం కుంభకోణంపై సీబీఐ విచారణకు ఆదేశించాలన్న డిమాండ్
- జిల్లాల రద్దుపై వస్తున్న ప్రచారంలో నిజం లేదని స్పష్టీకరణ

గత బీఆర్ఎస్ పాలనలో ఫోన్ ట్యాపింగ్ ద్వారా ప్రజలను బ్లాక్‌మెయిల్ చేశారని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంచలన ఆరోపణలు చేశారు. బీఆర్ఎస్ అంటే 'బ్లాక్‌మెయిల్ రాజకీయ సమితి' అని అభివర్ణించిన ఆయన, ఫోన్ ట్యాపింగ్‌తో వందల కోట్లు దోచుకున్నారని విమర్శించారు. బీఆర్ఎస్ పార్టీ ఖాతాలో ఉన్న రూ.1,500 కోట్లు అక్రమ మార్గాల్లో సంపాదించినవేనని ఆరోపించారు. మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆదివారం ములుగు జిల్లాలో జరిగిన బహిరంగ సభలో ఆయన ప్రసంగించారు.పదేళ్ల పాలనలో అధికారాన్ని దుర్వినియోగం చేసి మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ అక్రమ సంపదను కూడబెట్టారని రేవంత్ రెడ్డి ధ్వజమెత్తారు.

- మిగతా 2లో...

## చరిత్రలో బూతులు మాట్లాడే ఏకైక మంత్రిగా రేవంత్ రెడ్డి మిగిలిపోతాడు



- సీఎం రేవంత్ రెడ్డిపై బీఆర్ఎస్ నేత కేటీఆర్ తీవ్ర విమర్శలు
- చరిత్రలో రేవంత్ అంత చెత్త సీఎం ఎవరూ లేరన్న కేటీఆర్
- బూతులు మాట్లాడటం తప్ప అభివృద్ధిపై దృష్టి లేదని ఆరోపణ
- మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్‌ను ఓడించాలని ప్రజలకు పిలుపు

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. రేవంత్ రెడ్డి అంత చెత్త, నీచమైన ముఖ్యమంత్రి చరిత్రలోనే ఎవరూ లేరని సంచలన వ్యాఖ్యలు చేశారు. తాండూరు పట్టణంలో మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న ఆయన, రేవంత్ రెడ్డి పాలనపై ఘాటుగా విమర్శలు గుప్పించారు."ఏ ముఖ్యమంత్రి అయినా పర్యటనకు వెళ్తే అభివృద్ధి

- మిగతా 2లో...



## చెన్నైలో పెళ్లి వేడుకకు హాజరైన స్టాలిన్, జగన్, విజయ్

- చెన్నైలో జరిగిన వివాహ వేడుకలో సందడి
- పక్కపక్కనే కూర్చుని మాట్లాడుకున్న జగన్, విజయ్
- విజయ్ రాజకీయ ప్రవేశం నేపథ్యంలో పెరిగిన ఆసక్తి
- 'జన నాయకుడితో జన నాయగన్' అంటూ వైరల్ అవుతున్న ఫొటోలు



- మిగతా 2లో...

## టౌన్లలో ఇందిరమ్మ టవర్లు.. జీ ప్లస్ 3, 5 పద్ధతిలో నిర్మాణం



- ఒక్కో టవర్‌లో 12 ఇండ్లు..
- ఇప్పటికే 19 స్థలాల గుర్తింపు
- వచ్చే ఆర్థిక సంవత్సరం నుంచి పనులు స్టార్ట్
- అఫర్డబుల్ హౌసింగ్ పాలసీ.. టౌన్ షిప్‌ల నిర్మాణం
- బడ్జెట్ ప్రపోజల్స్ అందజేసిన హౌసింగ్ శాఖల

- మిగతా 2లో...

హైదరాబాద్ , : రూరల్ ప్రాంతాల్లో శరవేగంగా ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం సాగుతున్న నేపథ్యంలో ఇపుడు అర్బన్ ఏరియాల్లో ఇళ్ల నిర్మాణంపై హౌసింగ్ శాఖ ఫోకస్ పెట్టింది. రూరల్‌లో నియోజకవర్గానికి 3500 ఇళ్ల చొప్పున మూడున్నర లక్షల ఇళ్లు మంజూరు చేయగా ఇందులో రెండున్నర లక్షల ఇళ్లు స్టార్ట్ అయ్యాయి. ఇందులో భాగంగా జీహెచ్ ఎంసీ తో పాటు మున్సిపాలిటీలు, కార్పొరేషన్లలో జీ ప్లస్ 3 లేదా 5 ఫ్లోర్లలో ఇందిరమ్మ టవర్లను ప్రభుత్వం నిర్మించనుంది. వీటిని వచ్చే ఆర్థిక సంవత్సరం అంటే ఏప్రిల్ నుంచి పనులు స్టార్ట్ చేయనున్నారు. వీటితో పాటు పేద, మధ్య తరగతి ప్రజలకు తక్కువ ధరకు



## ఉగ్రవాదంపై ద్వంద్వ ప్రమాణాల్లేవు

- రాజీ పడకుండా పోరాడతాం
- వ్యూహాత్మక రంగాల్లో మలేసియాతో బంధాలు
- ఇండో-పసిఫిక్‌లో శాంతి-సుస్థిరతకు కట్టుబడి ఉన్నాం: మోదీ
- 11 ఒప్పందాలపై సంతకాలు

కౌలాలంపూర్: ఉగ్రవాదంపై తమ సందేశం విస్పష్టమని, దానిలో ద్వంద్వ ప్రమాణాలకు/రాజీకి తావే లేదని భారత ప్రధాని నరేంద్రమోదీ స్పష్టంచేశారు. మలేసియా పర్యటనలో భాగంగా ఆదివారం ఆయన పుత్రజయ నగరం వేదికగా ప్రధాని అన్వర్ ఇబ్రహీంతో ద్వైపాక్షిక చర్చలు జరిపారు. సెమీ కండక్టర్లు సహా కీలక రంగాల్లో సహకారానికి సంబంధించి 11 ఒప్పందాలపై వారి సమక్షంలో సంతకాలు జరిగాయి. ఉగ్రవాదంపై పోరులో భారత వైఖరిని మోదీ మరోసారి తేల్చిచెప్పారు. దీనికోసం భారత్, మలేసియాలు నిఘా వర్గాల సమాచారాన్ని ఇచ్చిపుచ్చుకుంటున్నాయని వెల్లడించారు. ఇరుదేశాల పరిధిలోని సముద్ర మార్గాల భద్రతకూ ప్రాధాన్యం ఇస్తున్నామని తెలిపారు. "ఇండో-పసిఫిక్ ప్రాంతం

- మిగతా 2లో...

# సాక్ష్యాలన్నీ సేఫ్

హైదరాబాద్: నాంపల్లిలోని తెలంగాణ ఫోరెన్సిక్ ల్యాబ్ భవనంలో అగ్ని ప్రమాదంపై ఎస్ఎ స్ఎల్ డైరెక్టర్ గోయల్ కీలక వ్యాఖ్యలు చేశారు. కేసుకు సంబంధించిన సాక్ష్యాలు అన్నీ సేఫ్ గా ఉన్నాయని, ఇప్పటికే కొన్ని మెటీరియల్స్ కోర్టుకు సమర్పించామని చెప్పారు. దీనిపై సోషల్ మీడియాలో కొందరు తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఫైర్ అయ్యారు. 'అగ్నిప్రమాదం సమయంలో ఆఫీసులో ఎవరెవరు ఉన్నారు. అనే దానిపై ఆరా తీస్తున్నం. దయచేసి సోషల్ మీడియాలో జరుగుతున్న ప్రచారం నమ్మొ ద్దు. నిన్న ఉదయం 10 గంటలకు ప్రమాదం జరిగింది. ఎఫ్ఎస్ఎల్ ఉద్యోగి సాయికృష్ణసీఐ శ్రీనివాస్ రెడ్డికి సమాచారం అందించారు. ఘటనా స్థలానికి 10.30 నిమిషాలకు అగ్నిమా పక సిబ్బంది చేరుకున్నారు. మధ్యాహ్నం 1.30 నిమిషాలకు మంటలు అదుపులోకి వచ్చాయి..2013లో ఏసీబీకి సంబందించిన కేసు 16 మెటీరియల్స్ ధ్వంసమయ్యాయి. దీనికి సం బంధించిన మెటీరియల్స్ 2021లోనే ఏసీబీ కోర్టులో డిపాజిట్ చేశాం. ఓటుకు నోటు కేసులో రిపోర్టులను అట్రెడ్ ఏసీబీకి ఫోరెన్సిక్ సైన్స్ ల్యాబ్ ఇచ్చింది. ఇక్కడ ఆధారాలు కాలిపోయినా ఏసీబీ దగ్గర ఉన్నాయి. ఈ కేసుకు సంబంధించిన ఆధా రాలతో ఎలాంటి నష్టం లేదు. ఓటుకు నోటు కేసులో యధావిధిగా నడుస్తుంది. 2024లో పంజాగుట్ట పోలీసు స్టేషన్ కు సంబంధించిన ఫోన్ ట్యాపింగ్ కేసు 136 మెటీరియల్స్ ఎస్ఏసిల్ కి వచ్చాయి. ప్రమాదంలో 7 మెటీరియల్స్ కాలిపోయాయి. వీటిని రిట్రీవ్ చేస్తం. అగ్ని ప్రమా దంపై విచారణ జరుగుతోంది' అని తెలిపారు.

**ఫోరెన్సిక్ ల్యాబ్ అగ్నిప్రమాదం వెనుక కేటీఆర్ కుట్ర**

హైదరాబాద్: నాంపల్లిలోని ఫోరెన్సిక్ ల్యాబ్ అగ్నిసమాదం వెనుక ఆధారాలను కప్పిపుచ్చే ప్రయత్నం ఏమైనా ఉంది అంటూ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ చేసిన ఆరోపణలకు భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి కౌంటర్ ఇచ్చారు. దీని వెనుక కేటీఆర్ హస్తంఉంది ఏమోనని నాకు అనుమానం కలుగుతోందని సంచలన వ్యాఖ్యలు చేశారు. ఈ ఫోరె నిసింక్ ల్యాబ్లో ఫోన్ ట్యాపింగ్ టేపులు, ఫోన్ ట్యాపింగ్ కేసుకు సంబంధించిన వివరాలు ఉన్నాయని అందుకే కేటీఆర్ ముందే వచ్చి రేవంత్ రెడ్డిపై అభాండాలు వేస్తున్నారని ఫైర్ అయ్యారు. 'మీ చరిత్ర గతంలో తెలంగాణ ప్రజలు చూశారు. అసెంబ్లీ ఎన్నికల్లో ఓడిపో గానే ఎస్బుఆఫీస్లో సీసీ కెమెరాలు బంద్ చేసి ఇజ్రాయిల్ నుంచి తెచ్చిన పరికరాలు, ఫైల్స్ మొత్తం ధ్వంసం చేసి మూసీ నదిలో పారేశారు. ఫోన్ ట్యాపింగ్ అంశంలో కేటీఆర్ కుటుంబం విచారణ ఎదుర్కొంటుంది. అందువల్ల ఫోరెన్సిక్ ల్యాబ్ వెనుక కుట్ర ఉంటే అది కేటీఆర్ వైపు నుంచే ఉంటుంది. మున్సిపల్ ఎన్నికల్లో ప్రజలు మరోసారి బీఆర్ఎస్ వీపు చింతపండు చేస్తారని కేటీఆర్ కు అర్థమైంది. అందుకే రేవంత్ రెడ్డిపై విష ప్రచారం చేస్తే ఓట్లు వస్తాయని చిల్లర ప్రచారం చేస్తున్నారు. బావ బావమరిది ఇద్దరూ కలిసి పొద్దున ఒకరు, మధ్యాహ్నం మరొకరు, సాయంత్రం ఒకరు ప్రెస్ మీట్, ట్విట్టర్, చిట్ చాట్ పేరుతో ప్రజలను చీట్ చేస్తున్నరు 'అని అన్నారు.

**ఫోరెన్సిక్ ల్యాబ్ దుర్ఘటనపై సమగ్ర విచారణ చేయించాలి**

భద్రాద్రి కొత్తగూడెం: ఫోరెన్సిక్ ల్యాబ్ లో జరిగిన దుర్ఘటనపై సమగ్ర విచారణ చేయించాలని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎస్.రాంచందర్ రావు డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ హయాంలో జరిగిన కుంభకోణాలకు సంబంధించిన ఫైల్స్ కాలిపోవడం కుటేనని ఆరోపించారు. కొత్తగూడెం మున్ని పల్ కార్పొరేషన్లో ఆయన తమ పార్టీ అభ్యర్థులకు మద్దతుగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రేవంత్ కేసును బీఆర్ఎస్ ప్రభుత్వం పరేండ్లు నిర్లక్ష్యం చేసింద న్నారు. రెండు పార్టీలని ఒకే విధానాలని విమర్శించారు. రాష్ట్రాన్ని టీఆర్ఎస్ అప్పుల ఊబిలోకి నెట్టిందని, కాంగ్రెస్ 6 గ్యారెంటీలలో ఒక్కటి మినహా హామీలు విఫలం అయ్యాయన్నారు. కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన నిధులను రెండు ప్రభుత్వాలు దారి మళ్లించాయని ఆరోపించారు. రాష్ట్రానికి సీఎం రేవంత్తువు, మాజీ సీఎం కేసీఆర్ కేతువు అని పేర్కొన్నారు. రాష్ట్ర కేబినెట్ లో డీసీల లెక్క తేల్చాలని డిమాండ్ చేసిన బీజేపీ చీఫ్- సభలో సభ్యత్వం లేకుండా ముస్లింక్ మంత్రి పదవి ఇచ్చారని విమర్శించారు. కాంగ్రెస్ లో వర్గపోరుతోనే కుంభకోణాలు బయట పడ్డాయన్నారు.. సింగరేణి కార్మికుల సమస్యలను కేంద్ర దృష్టికి తీసుకెళ్తామని హామీ ఇచ్చారు.

# ఫోరెన్సిక్ ల్యాబ్ ఘటనపై జ్యుడీషియల్ విచారణ జరపాలి

హైదరాబాద్లోని ఫోరెన్సిక్ సైన్స్ ల్యాబొరేటరీలో (ఎఫ్ఎస్ఎల్) శనివారం జరిగిన అగ్నిప్రమాదంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సంచలన ఆరోపణలు చేశారు. 'ఓటుకు నోటు' కేసుకు సంబంధించిన కీలక సాక్ష్యాలను ధ్వంసం చేసేందుకే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ కుట్ర పన్నారని, ఇది ముమ్మాటికీ ప్రభుత్వ ప్రాయోజిత ఘటనే అని ఆయన ఆరోపించారు. ఈ ఘటనపై తక్షణమే న్యాయ విచారణ జరపాలని ఆయన డిమాండ్ చేశారు.ఆదివారం నాడు హనుమకొండలో మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా కేటీఆర్ మీడియాతో మాట్లాడారు. 'ఓటుకు నోటు' కేసు తుది తీర్పు దశకు చేరుకున్న సమయంలో, సాక్ష్యాలను శాశ్వతంగా నాశనం చేయాలనే దురుద్దేశంతోనే ఈ ప్రమాదాన్ని సృష్టించారని అన్నారు. అత్యంత భద్రత ఉండే ల్యాబ్లో, అదీ శీతాకాలంలో మంటలు చెలరేగడం, 24 గంటలూ సిబ్బంది ఉండాల్సిన చోట ఎవరూ లేకపోవడం వంటివి అనేక అనుమానాలకు తావిస్తున్నాయని కేటీఆర్ పేర్కొన్నారు.

"ప్రారంభంలో స్వల్ప నష్టమే జరిగిందని అధికారులు చెప్పారు. కానీ ఆ తర్వాత 2015 నుంచి పదేళ్ల విలువైన సాక్ష్యాధారాలు పూర్తిగా కాలిపోయాయని ఎఫ్ఐఆర్లో పేర్కొనడం కుట్ర అనే అనుమానాన్ని బలపరుస్తోంది" అని కేటీఆర్ వివరించారు. కేవలం ఒక అంతస్తుకు పరిమితమైన మంటలను ఆర్పేందుకు మూడున్నర గంటలకు పైగా సమయం ఎందుకు పట్టిందని ఆయన ప్రశ్నించారు. ఈ ఘటనలో దాదాపు 50 కంప్యూటర్లు, సర్వర్లు, డిజిటల్ రికార్డులు కాలిపోయాయని ఆరోపించారు. ఈ ప్రమాదంలో వేలాది తీవ్రమైన క్రిమినల్ కేసులకు సంబంధించిన ఆధారాలు కూడా ధ్వంసమయ్యాయని, ఇది ప్రజా భద్రతకు

పెను ముప్పు అని కేటీఆర్ ఆందోళన వ్యక్తం చేశారు. ఢిల్లీ పెద్దల అండతోనే ముఖ్యమంత్రి ఇదంతా చేస్తున్నారని ఆరోపిస్తూ, దీనిపై కేంద్ర ప్రభుత్వ దర్యాప్తు సంస్థలతో విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర పోలీసులపై నమ్మకం లేదని, వారు సీఎంకు ప్రైవేట్ సైన్యంలా పనిచేస్తున్నారని విమర్శించారు. ఘటనపై రిటైర్డ్ జడ్జితో న్యాయ విచారణ జరపాలని, అఖిలపక్ష బృందాన్ని ఎఫ్ఎస్ఎల్ ప్రాంగణాన్ని సందర్శించేందుకు అనుమతించాలని కోరారు.

# బీఆర్ఎస్, బీజేపీ రెండు పార్టీలూ ఒక్కటే

- మొదటి పేజి తరువాయి

వ్యాపారవేత్తల ఫోన్లు ట్యాప్ చేసి, వారి ఆస్తులను బలవంతంగా బదిలీ చేయించుకున్నారని బీజేపీ ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి చెప్పిన విషయాన్ని సీఎం గుర్తుచేశారు. ప్రతిపక్ష నేతలు, జర్నలిస్టులు, న్యాయమూర్తులు, సినీ తారలనే కాకుండా చివరికి భార్యాభర్తల మధ్య సంభాషణలను కూడా విన్నారని తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు.కాళేశ్వరం, ఫార్ములా-ఈ రేస్ కుంభకోణాలపై సీబీఐ విచారణకు ఆదేశించకపోవడంపై కేంద్ర ప్రభుత్వాన్ని ఆయన తీవ్రంగా విమర్శించారు. కేంద్రమంత్రి కిషన్ రెడ్డి 'కిషన్ రావు'గా మారి కేసీఆర్కు దత్తపుత్రుడిగా మారారని ఎద్దేవా చేశారు. సోనియా గాంధీ, రాహుల్ గాంధీలపై సీబీఐ, ఈడీ కేసులు పెట్టిన కేంద్రం, కాళేశ్వరం స్కామ్పై విచారణకు ఎందుకు వెనుకాడుతోందని ప్రశ్నించారు. కేసీఆర్, కేటీఆర్, హరీశ్ రావులను కిషన్ రెడ్డి కాపాడుతున్నారని ఆరోపించారు. బీఆర్ఎస్, బీజేపీలు ఒకే నాణేనికి రెండు ముఖాలని, కాంగ్రెస్ను ఓడించేందుకు రెండు పార్టీలు కుమ్మక్కయ్యాయని అన్నారు.కేసీఆర్ కుటుంబం టీవీ ఛానెళ్లు, వార్తాపత్రికలతో వేల కోట్ల వ్యాపారాలు సంపాదించింది కానీ, పేదలకు డబుల్ బెడ్రూమ్ ఇళ్లు కట్టివ్వలేదని రేవంత్ విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతి నియోజకవర్గంలో 3,500 ఇందిరమ్మ ఇళ్లను నిర్మిస్తోందని, రూ.22,500 కోట్లతో 4.5 లక్షల ఇళ్లు కట్టిస్తున్నామని తెలిపారు. జిల్లాల పునర్వ్యవస్థీకరణపై బీఆర్ఎస్ తప్పుడు ప్రచారం చేస్తోందని, భూపాలపల్లి జిల్లాను రద్దు చేస్తారనేది అవాస్తవమని స్పష్టం చేశారు. అసెంబ్లీలో చర్చించకుండా, ప్రజల అభిప్రాయాలు తీసుకోకుండా ఏ జిల్లాను రద్దు చేసేది లేదని హామీ ఇచ్చారు.

# టౌన్లలో ఇందిరమ్మ టవర్లు.. జీ ప్లస్ 3, 5 పద్ధతిలో నిర్మాణం

- మొదటి పేజి తరువాయి

ఎంఐజీ, ఎల్ ఐజీ కాలనీలు నిర్మించటం, శాటిలైట్ టౌన్ షిప్ లు నిర్మాణాలు చేయాలని ప్రభుత్వం యోచిస్తుంది. ఈ మూడు నిర్మాణాలకు వచ్చే బడ్జెట్ లో నిధులు కేటాయించాలని ఫైనాన్స్ కు హౌసింగ్ అధికారులు ప్రపోజల్స్ పంపించారు. త్వరలో హౌసింగ్ మంత్రి దగ్గర రివ్యూ చేపట్టి, తరువాత డిప్యూటీ సీఎం శాఖల వారీగా రివ్యూలు చేయనున్నారు.

**వచ్చే ఆర్థిక సంవత్సరం నుంచి పనులు స్టార్ట్**

అర్బన్ ఏరియాల్లో స్టార్ట్ చేయనున్న ఇందిరమ్మ టవర్లను ముందుగా జీహెచ్ ఎంసీలో స్టార్ట్ చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఏప్రిల్ నుంచి జీహెచ్ ఎంసీలో పనులు స్టార్ట్ చేయనున్నట్లు అధికార వర్గాల్లో చర్చ సాగుతోంది. అర్బన్ ఏరియాల్లో అర్హులు ఎక్కువ ఉండి సొంత జాగా లేని వాళ్లకు ఇళ్ల నిర్మాణంకు స్లమ్ ఏరియాలు, ప్రభుత్వ స్థలాలు గుర్తించి వివరాలు అందచేయాలని జిల్లా కలెక్టర్లను హౌసింగ్ శాఖ ఆదేశించింది. వీటి వివరాలు హౌసింగ్ శాఖకు చేరాయి. నగర ప్రాంతాల్లో సొంత స్థలం లేని వేలాది మందికి ఈ విధానం ద్వారా లబ్ధి చేకూరనుంది. ఒకే చోట వందలాది కుటుంబాలు నివసించేలా గేటెడ్ కమ్యూనిటీ తరహాలో ఈ ప్రాజెక్టులు ఉండబోతున్నాయి. ముఖ్యంగా మురికివాడల్లో నివసించే వారికి మెరుగైన జీవన ప్రమాణాలు కల్పించడమే ఈ టవర్ల నిర్మాణ ప్రధాన ఉద్దేశ్యం. కొన్ని జిల్లాల్లో రెవెన్యూ పురపాలక శాఖ అధికారులు నగరంలోని వివిధ ప్రాంతాల్లో అనువైన భూములను సర్వే చేస్తున్నారు. ముందుగా జీహెచ్ ఎంసీలో 19 చోట్ల స్లమ్ ఏరియాలను గుర్తించింది.

ఇక్కడ జీ ప్లస్ 3 లేదా 5 ఫ్లోర్లలో ఇందిరమ్మ టవర్లను నిర్మించనున్నారు. గ్రౌండ్ ఫ్లోర్లలో పార్కింగ్ కు స్థలం వదిలేసి ఒక్కో ఫ్లోర్ లో 2 ఇళ్ల చొప్పున మూడు టవర్లలో 12 ఇళ్ల చొప్పున నిర్మించనున్నారు. ఇంటి నిర్మాణం, రోడ్లు, డ్రైనేజీ, విద్యుత్, తాగునీరు వంటి కనీస సౌకర్యాలు కల్పించనున్నారు. మౌలిక వసతులు మొత్తం కలిపి ఒక్కో ఇంటికి రూ. 8 లక్షలు ఖర్చు అవుతుందని అధికారులు అంచనా వేశారు. ఒక్కో ఇంటి నిర్మాణానికి ప్రభుత్వం ఇచ్చే ఆర్థిక సాయంతో పాటు, అవసరమైన చోట అదనపు నిధులను వెచ్చించి ఈ టవర్లను పూర్తి చేయాలని నిర్ణయించారు. ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి ప్రభుత్వం రూ. 5 లక్షలు ఖర్చు చేస్తోంది. ఇందులో రూరల్ లో రూ. 72 వేలు , అర్బన్ లో రూ.1.50 లక్షలు కేంద్రం ఇస్తోంది. అయితే ప్రభుత్వం ఇచ్చే వ్యయంకు మరో రూ. 3 లక్షలు అదనంగా ఖర్చు కానుంది. వీటిని మెప్మా తో పలు మార్గాల నుంచి సేకరించాలని ప్రభుత్వం భావిస్తోంది. ఇందిరమ్మ ఇళ్లను ప్రతి నియోజకవర్గానికి 3500 ఇళ్ల ను ప్రభుత్వం మంజూరు చేసింది. అర్బన్ ఏరియాల్లో కూడా ఇలాగే మంజూరు చేయాలని ప్రభుత్వం భావిస్తోంది.

**అఫర్డబుల్ హౌసింగ్ పాలసీ ప్రకటన**

రాష్ట్రంలో ఇళ్లు లేని ప్రతి పేదవాళ్లకు ఇళ్లు నిర్మించి తక్కువ ధరలకు అందించాలని అఫర్టబుల్ హౌసింగ్ పాలసీని ప్రభుత్వం

తీసుకరానుంది. వచ్చే నెల ప్రవేశపెట్టనున్న బడ్జెట్ లో అఫర్టబుల్ హౌసింగ్ పాలసీని ప్రభుత్వం ప్రకటించనుంది. ఇప్పటికే డ్రాఫ్ట్ పాలసీ రెడీ అయింది. త్వరలో ఈ పాలసీపై బిల్డర్లతో హౌసింగ్ అధికారులు, ఈ పాలసీ ఖరారుకు ప్రభుత్వం నియమించిన కన్సల్టెన్సీ మీటింగ్ నిర్వహించి సలహాలు సూచనలు తీసుకోనుంది. హైదరాబాద్ తో పాటు రాష్ట్ర వ్యాప్తంగా హౌసింగ్ బోర్డు కు ఉన్న భూముల్లో ఎంఏజీ, ఎల్ ఐ జీ టవర్లను నిర్మించనున్నారు. హౌసింగ్ బోర్డు నోడల్ ఏజెన్సీగా టెండర్లు పిలిచి ప్రైవేట్ బిల్డర్లకు ఈ నిర్మాణ బాధ్యతలు అప్పగించనున్నారు. ఇక ఫ్యాక్టరీలు ఉన్న ప్రాంతాల్లో శాటిలైట్ టౌన్ షిప్ లు నిర్మాణానికి సైతం నిధులు కేటాయించాలని అధికారులు ఫైనాన్స్ కు ప్రపోజల్స్ అందించారు.

# ఉగ్రవాదంపై ద్వంద్వ ప్రమాణాల్లేవు

- మొదటి పేజి తరువాయి

ఇప్పుడు ప్రపంచ వికాసానికి ఒక ఇంజిన్లా మారింది. మేం ఆసియాన్ కూటమి దేశాలు సహా యావత్ ఇండో-పసిఫిక్ ప్రాంతంలో శాంతి, సుస్థిరతలను కోరుకుంటున్నాం. ఇంధన, మౌలిక సదుపాయాలు, తయారీ రంగాల్లో ఇరుదేశాల సహకారం బలోపేతమైంది. డిజిటల్ ఎకానమీ, బయోటెక్, ఐటీ విభాగాల్లో ఇరుదేశాల మధ్య పరస్పర పెట్టుబడుల ప్రవాహం పెరిగింది. మలేసియా- భారత్ ప్రజల మధ్య సంబంధాలు సైతం మరింత మెరుగయ్యాయి. ఫలితంగా ఇరుదేశాల్లో పర్యాటక రంగానికి ఊతం లభించింది. ఈ విజయాల స్ఫూర్తితో మలేసియా, భారత్ భాగస్వామ్యాన్ని మునుపెన్నడూ లేనంత వేగంతో బలోపేతం చేయాలని ఇరువురం నిర్ణయించాం. ఇకపై రక్షణ రంగం, సెమీకండక్టర్ల తయారీ విభాగాల్లోనూ సహకారాన్ని పెంచుకోనున్నాం" అని చెప్పారు. మలేసియాలోని నలుగురు ప్రముఖ వ్యాపారవేత్తలతో మోదీ సమావేశమై.. భారత వృద్ధి గాథలో పాలుపంచుకోవాలన్న వారి ఆసక్తిని అభినందించారు. మలేసియాలోని భారత సంతతి మంత్రులు, ఎంపీలు, సెనేటర్లతోనూ భేటీ అయ్యారు. ఈ సందర్భంగా తమిళుల గురించి మరోసారి ప్రశంసలు కురిపించారు. ఆజాద్ హింద్ ఫౌజ్లో పనిచేసిన జెయరాజ్ రాజారావుతో భేటీ అయ్యారు.

**పెర్దన పుత్రలో ఘన స్వాగతం**

మోదీ ఆదివారం ఉదయం కౌలాలంపూర్ నుంచి పుత్రజయ నగరానికి చేరుకున్నారు. మలేసియా ప్రధానమంత్రి అన్వర్ ఇబ్రహీం అధికారిక నివాసం పెర్దన పుత్రలో అధికారిక లాంఛనాలతో ఆయనకు స్వాగతం లభించింది. అనంతరం ఇరుదేశాల ఉన్నతాధికారుల బృందాలు, ప్రధానుల మధ్య ద్వైపాక్షిక సమావేశాలు జరిగాయి. దేశీయ కరెన్సీల్లో చెల్లింపుల్ని ప్రోత్సహించే ప్రయత్నాలను ఇరుదేశాలూ కొనియాడాయి. భారత్తో వాణిజ్యానికి మరిన్ని అవకాశాలు లభిస్తే తమకెంతో ప్రయోజనమని ఇబ్రహీం అన్నారు. మలేసియా పర్యటన ముగించుకుని మోదీ భారత్కు బయల్దేరారు.

# కమ్యూనిస్టుల భావజాలమే విధ్వంసకరం

- మొదటి పేజి తరువాయి

అనుకున్న మేరకు మార్చి 31 నాటికి ఈ ముప్పు పూర్తిగా తొలగిస్తామని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా కమ్యూనిస్టుల భావజాలం దేశానికి విధ్వంసకరమని షా వ్యాఖ్యానించారు. ఈ భావజాలాన్ని భారత్ త్వరగా వదిలించుకోవాలని అన్నారు. ఛత్తీస్గఢ్ రాజధాని నయా రాయ్పూర్లో ఆదివారం వామపక్ష తీవ్రవాదంపై నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడారు.

# చెన్నైలో పెళ్లి వేడుకకు హాజరైన స్టాలిన్, జగన్, విజయ్

రాజకీయ, సినీ రంగాలకు చెందిన ముగ్గురు ప్రముఖులు ఒకే వేడుకలో కనిపించి అందరి దృష్టిని ఆకర్షించారు. తమిళనాడు ముఖ్యమంత్రి ఎం.కె. స్టాలిన్, ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి జగన్, నటుడు-రాజకీయ నేత 'దళపతి' విజయ్ ఆదివారం చెన్నైలో జరిగిన ఒక వివాహ వేడుకలో పాల్గొన్నారు. ఇటీవలే రాజకీయాల్లోకి ప్రవేశించిన విజయ్.. ఇద్దరు అగ్రనేతలతో కలిసి కనిపించడం ప్రాధాన్యతను సంతరించుకుంది.వైసీపీ అధినేత జగన్ బంధువు వై.ఎస్. సునీల్ రెడ్డి కుమారుడు సాహిల్ రెడ్డి వివాహం చెన్నైలో ఘనంగా జరిగింది. ఈ వేడుకకు హాజరైన స్టాలిన్, జగన్, విజయ్ నూతన వధూవరులను ఆశీర్వదించారు. జగన్, విజయ్ పక్కపక్కనే కూర్చుని కాసేపు ముచ్చటించుకోవడం కెమెరాల కంటపడింది. ఇందుకు సంబంధించిన ఫొటోలు, వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. ఇటీవలే 'తమిళగ వెట్రి కళగం' (టీవీకే) పేరుతో విజయ్ రాజకీయ పార్టీని స్థాపించిన విషయం తెలిసిందే. 2026 తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేయనున్నట్లు ఆయన ప్రకటించారు. మరోవైపు, 'జన నాయగన్' అనే తన సినిమా సెన్సార్ వివాదాలతో వార్తల్లో నిలిచారు. ఈ రాజకీయ పరిణామాల నేపథ్యంలో జగన్, స్టాలిన్ వంటి ప్రముఖ నేతలతో విజయ్ కనిపించడం తమిళ రాజకీయ వర్గాల్లో ఆసక్తికర చర్చకు దారితీసింది. ఈ వివాహ వేడుకకు నటులు సూర్య, కార్తి కూడా హాజరయ్యారు.

# రూ.45,28,822 కోట్ల దిగుమతులిక సులభం

- మొదటి పేజి తరువాయి

కోట్ల భారత ఆర్థిక వ్యవస్థకు ఇది పెద్ద సంఖ్య కాదని అభిప్రాయపడ్డారు. కేవలం ఏవియేషన్ రంగంలోనే రూ.9.06 లక్షల కోట్లకుపైగా దిగుమతులు అవసరమని, దానికి చమురు, ఎల్ఎన్జీ, ఎల్పీజీ, ముడి చమురు అదనమని తెలిపారు. అమెరికాతో మధ్యంతర వాణిజ్య ఒప్పంద ఫ్రేమ్వర్క్ ఖరారైన నేపథ్యంలో ఆదివారం ఆయన పీటీఐ వీడియోస్ ఇంటర్వ్యూలో మాట్లాడారు. '18శాతం సుంకాలను ఎదుర్కొంటున్న భారతీయ ఉత్పత్తులు.. ఇతర దేశాలతో పోలిస్తే అమెరికా మార్కెట్లలో బాగానే లబ్ధి పొందుతాయి. మనతో పోటీపడే చైనాపై 35శాతం, ఇతర ఆసియా దేశాలపై 19శాతం సుంకాలున్నాయి. మనం ప్రపంచంలోని అన్ని దేశాల నుంచి దిగుమతులు చేసుకుంటున్నాం. వచ్చే ఐదేళ్లలో ఇవి రూ.181.15 లక్షల కోట్లకు చేరనున్నాయి. అందుకే భారత్లో డిమాండు ఉందని అమెరికా ప్రతినిధులకుచెప్పా. సుంకాలను తగ్గించడం ద్వారా పోటీపడాలని సూచించా' అని గోయల్ తెలిపారు.

**సెమీ కండక్టర్ చిప్లకు గిరాకీ**

'దేశ ఆర్థిక వ్యవస్థ వేగంగా ఎదుగుతోంది. అందువల్ల పలు ప్రత్యేక రంగాల్లో దిగుమతుల డిమాండు పెరుగుతోంది. సెమీ కండక్టర్ చిప్లు, హైఎండ్ యంత్రాలు, డేటా సెంటర్ల పరికరాలు, విమానాలు, విమాన విడి భాగాలు, ఇంధన పరికరాలకు డిమాండు ఉంటుంది. 10 గిగావాట్ల డేటా సెంటర్లను దేశంలో చూడవచ్చు. వాటికి అవసరమైన పరికరాలను దిగుమతి చేసుకోవాల్సి ఉంటుంది. వాటిని అమెరికా సరఫరా చేయగలదు' అని వివరించారు. 'మనకు విమానాలు అవసరం. విమాన ఇంజిన్లు అవసరం. విడి భాగాలూ కావాలి. ఇప్పటికే ఈ రంగంలో రూ.4.53 లక్షల కోట్ల ఆర్డర్లను బోయింగ్కు ఇచ్చాం. అవి మరింత పెరగనున్నాయి' అని తెలిపారు. మనతో పోటీపడే దేశాలతో పోలిస్తే మనపైనే ప్రతీకార సుంకాలు తక్కువగా ఉన్నాయని వివరించారు. అమెరికాతో వాణిజ్య ఒప్పందంతో మన రైతులకు, మత్స్యకారులకు ప్రయోజనం కలగనుందని గోయల్ తెలిపారు.

**ప్రతి ఒక్కరితో చర్చించా**

'నేను అమెరికా ప్రతినిధుల్లో ప్రతి ఒక్కరినీ వ్యక్తిగతంగా కలిశా. వారితో బలమైన బంధాన్ని ఏర్పరుచుకున్నాం. ఇప్పుడంతా ఒక కుటుంబంలా కలిసిపోయాం' అని గోయల్ తెలిపారు.

## చరిత్రలో బూతులు మాట్లాడే ఏకైక మంత్రిగా

# రేవంత్ రెడ్డి మిగిలిపోతాడు

- మొదటి పేజి తరువాయి

కార్యక్రమాల గురించి మాట్లాడతారు. కానీ, బూతులు మాట్లాడే ఏకైక ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి చరిత్రలో నిలిచిపోతారు" అని కేటీఆర్ అన్నారు. గత రెండేళ్లుగా కేసీఆర్ను తిట్టడం తప్ప రేవంత్ చేసిందేమీ లేదని దుయ్యబట్టారు. ప్రతిరోజూ వందల కోట్లు ఎలా సంపాదించాలన్న ఆలోచనే రేవంత్ రెడ్డికి ఉందని ఆరోపించారు.తాండూరు నర్సింగ్ కాలేజీని ఎత్తుకుపోయిన దొంగ రేవంత్ రెడ్డి అని కేటీఆర్ ఆరోపించారు. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి బుద్ధి చెప్పాలని, లేదంటే రాబోయే మూడేళ్ల వరకు ఆ పార్టీ నేతలు ప్రజలకు అందుబాటులో ఉండరని అన్నారు. రానున్న మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ను ఓడించి తగిన గుణపాఠం చెప్పాలని ఆయన ప్రజలకు పిలుపునిచ్చారు.

## కొండపల్లి సరిత విజయం.... ఇల్లందు అభివృద్ధికి చక్కని అవకాశం



**సికె న్యూస్ ప్రతినిధి :** ఇల్లందు పట్టణంలో ఎంతో చరిత్ర కలిగిన 23 వ వార్డు అభివృద్ధికి ఈ మున్సిపల్ ఎన్నికలు అవకాశం గా మారనున్నాయి. విద్యావంతురాలు గత మున్సిపల్ ఎన్నికల్లో కౌన్సిలర్గా పనిచేసిన కొండపల్లి సరిత 23వ వార్డు నుంచి అధికార పార్టీ కాంగ్రెస్ అభ్యర్థిగా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఎమ్మెల్యే కోరం కనకయ్య ఆశీర్వాదంతో పోటీ చేస్తున్న నేపథ్యంలో వార్డు ప్రజల్లోనూ అభివృద్ధి ఆశలు చిగురిస్తున్నాయి. స్థానికంగా నెలకొన్న సమస్యలపై పూర్తి అవగాహన కలిగిన సరిత విజయం 23వ వార్డు అభివృద్ధికి బాటలు వేయనుంది. ఈసారి ఎన్నికల్లో ఇల్లందులోనే ఒక ప్రత్యేక గుర్తింపు తెచ్చేలా 23వ వార్డు ప్రజల తీర్పు చారిత్రాత్మకం కానుంది. యువత మహిళలు మేధావుల్లో సైతం రాజకీయాలకు అతీతంగా వార్డు అభివృద్ధి ధ్యేయం కోసం మేమున్నాం అండగా అంటూ.. కొండపల్లి సరితకు అడుగడుగున నీరాజనం పలుకుతున్నారు.

## బిఆర్ఎస్ బిజెపి పాలనలో దుబ్బాకను అభివృద్ధి శూన్యం మంత్రి వివేక్

ప్రచారం లో పాల్గొన్న చేగుంట ఏఎంసి, డైరెక్టర్ లు



**ఫిబ్రవరి 08 (సీ కే న్యూస్) చేగుంట /** బిజెపి బిఆర్ఎస్ పాలనలో దుబ్బాకకు పట్టిన శని, దుబ్బాక అభివృద్ధి కుంటూపడిందని మెదక్ ఇంచార్జ్ మంత్రి వివేక్ వెంకటస్వామి అన్నారు.దుబ్బాక లో మునిసిపల్ ఎన్నికల ప్రచారంలో చేగుంట మార్కెట్ కమిటీ చైర్మన్ వెంగల్ రావు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ లు, మండల అధ్యక్షులు వడ్ల నవీన్ కుమార్ తో కలిసి ఎన్నికల ప్రచారం లో పాల్గొన్నారు, ఈ సందర్బంగా మంత్రి మాట్లాడుతూ, దుబ్బాక నిధులను, గత పాలకులు సిద్దిపేటకు తరలించి దుబ్బాక కు అన్యాయం చేయడం జరిగిందని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ నిబంధనలు పాటించని టీపీసీసీ ఉపాధ్యక్షుడు శ్రవణ్ కుమార్ రెడ్డి పై కఠినంగా వ్యవహరిస్తామని హెచ్చరించారు.
సిద్దిపేట జిల్లా దుబ్బాక మున్సిపాలిటీ పరిధిలోని డబుల్ బెడ్ రూమ్ రామలింగారెడ్డి కాలనీ, చేరువాపూర్ గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ దుబ్బాక నియోజకవర్గం ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి తో కలిసి మంత్రి వివేక్ వెంకటస్వామి మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకు కాకుండా ఇండిపెండెంట్ మద్దతుగా ప్రచారం నిర్వహించిన టిపిసిసి ఉపాధ్యక్షుడు శ్రవణ్ కుమార్ రెడ్డి పై అధిష్టానానికి సూచించడం జరిగిందని తెలిపారు. అధిష్టానం ఆదేశాల మేరకు చర్యలు తీసుకుంటామని మీడియాకు వెల్లడించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పేద ప్రజలకు సన్నబియ్యం, రేషన్ కార్డులు, డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పట్టాలను పంపిణీ చేయడం జరిగిందన్నారు. దుబ్బాక మున్సిపాలిటీలోని 20 వార్డుల్లో ఉన్న కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపిస్తే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ఒప్పించి రెవెన్యూ డివిజన్ ఏర్పాటు అయ్యే విధంగా చూస్తానని హామీ ఇచ్చారు. త్వరలోనే దుబ్బాక బస్ డిపోకు 10 బస్సులు మంజూరు అయ్యేలా కృషి చేస్తానని వెల్లడించారు. బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నన్ని రోజులు ఆ పార్టీ నాయకులు అవినీతికి పాల్పడడం తప్ప అభివృద్ధి చేయలేదని విమర్శించారు. కెసిఆర్ ఇంట్లో దోచుకున్న డబ్బుల వాటాల విషయంలో పంచాయతీ నడుస్తుందని ఆరోపించారు. ఇప్పటికైనా మున్సిపాలిటీలోని ఓటర్లు ఆలోచించి బిఆర్ఎస్, బిజెపి పార్టీల అభ్యర్థులకు ఓటుతో గుణపాఠం చెప్పాలన్నారు.,

## మన వార్డును ఆదర్శ వార్డుగా తీర్చిదిద్దేందుకు సరిత ని గెలిపించుకుందాం...

మన ఇల్లందు.. మన అభివృద్ధి.. మన హస్తం!



**సికె న్యూస్ ప్రతినిధి** ఇల్లందు మున్సిపాలిటీ 23వ వార్డు మరియు 24వ ఏరియా ఓటర్ల మహాశయులకు నమస్కారం!మన వార్డుల సమగ్ర అభివృద్ధికి, నిరంతరం మన మధ్యే ఉంటూ మన సమస్యల కోసం పోరాడే నాయకత్వం మనకు అవసరం. అందుకే, రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా మన ముందుకు వస్తున్నారు సరిత. సరిత కి ఎందుకు ఓటు వేయాలి? స్థానిక సమస్యల పరిష్కారం: డ్రైనేజీ వ్యవస్థ మెరుగుదల, వీధి దీపాలు, మరియు స్వచ్ఛమైన తాగునీటి సరఫరాను ప్రాధాన్యతగా తీసుకుంటారు. అందుబాటులో ఉండే నాయకత్వం: పదవిలో ఉన్నా లేకున్నా ప్రజల సమస్య విన్నప్పుడు స్పందించే గుణం ఆమె సొంతం. ప్రభుత్వ పథకాల అమలు: రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తున్న ఆరు గ్యారెంటీలను మన వార్డులోని అర్హులైన ప్రతి కుటుంబానికి అందేలా చూస్తారు. యువత అండ్ మహిళా సాధికారత: వార్డులోని నిరుద్యోగ యువతకు ఉపాధి మార్గాల పట్ల అవగాహన, మహిళా సంఘాల బలోపేతానికి కృషి చేస్తారు.“మాట ఇచ్చారు.. మార్పు తెస్తారు! మన వార్డును ఆదర్శ వార్డుగా తీర్చిదిద్దేందుకు సరిత ని గెలిపించుకుందాం.“ఓటు వేయండి.. మార్పును తీసుకురండి! గుర్తుంచుకోండి: హస్తం గుర్తుకే మీ అమూల్యమైన ఓటు వేసి, సరిత గారిని భారీ మెజారిటీతో గెలిపించవలసిందిగా ప్రార్థన.

# మున్సిపల్ ను అద్భుత పట్టణంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తా...కొండపల్లి సరిత గణేష్



- కోట్ల రూపాయలతో ఇల్లందు మున్సిపల్ ను అద్భుతంగా మలుస్తున్న...
- గత పాలకులు పట్టణాన్ని పట్టించుకున్న పాపాన పోలేదు...
- అడిగిన అన్ని పనులు ఇవ్వకుంటే నిలదీయండి...
- కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను అధిక మెజారిటీతో గెలిపించండి...

**సికె న్యూస్ ప్రతినిధి** ఇల్లందు మున్సిపల్ పరిధిలోని 23వ వార్డు అభ్యర్థిని కొండపల్లి సరిత ను మన కాంగ్రెస్ పార్టీ చేతి గుర్తుపై ఓటు వేసి గెలిపించాలనని ఓటర్లను అభ్యర్థించినరు..
జై కాంగ్రెస్ జై జై కాంగ్రెస్ హస్తం గుర్తుకే మన ఓటు ఈ సందర్భంగా మాట్లాడుతూ మన కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టిన రెండు సంవత్సరాల కాలంలోనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అద్భుత పాలనను అందిస్తున్నారని మహిళలకు ఉచిత బస్సు ప్రయాణంతో పాటు 500 రూపాయలకు గ్యాస్ సిలిండర్ 5 లక్షల ఆరోగ్యశ్రీని 10 లక్షలకు పెంచారని రైతు రుణమాఫీ సన్నబడ్లకు బోనస్, ఇందిరమ్మ గృహాలు, రేషన్ కార్డులు, ఉచిత కరెంటు అందించిన ఘనత కాంగ్రెస్ పార్టీ దేనని అన్నారు. 9 సంవత్సరాలు అధికారంలో ఉన్న బిఆర్ఎస్ పార్టీ ప్రజలకు చేసింది శూన్యమని ఇల్లందు నియోజకవర్గాన్ని పూర్తిస్థాయిలో భ్రష్టు పట్టించారని ఇల్లందు మండలం పై సమితి తల్లి ప్రేమను చూపారని గత పాలకులు కేవలం ఆస్తులు సంపాదించుకునేందుకే అధికారంలోకి వచ్చారని. తాను అధికారంలోకి వచ్చిన రెండు సంవత్సరాల కాలంలోనే ప్రజల కోరిక మేరకు నియోజకవర్గంలో అన్ని రకాల అభివృద్ధి కార్యక్రమాలను చేపడుతున్న మని తెలిపారు. సిసి రోడ్లు డ్రైనేజీలు తోపాటు మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తున్నానని, మన కాంగ్రెస్ ప్రభుత్వంలో అభివృద్ధి నిరంతర ప్రక్రియగా ముందుకు సాగుతామని ఇల్లందు పట్టణం నిరంతర అభివృద్ధి కాంగ్రెస్ పార్టీ లక్ష్యమని ఇప్పటికే పట్టణాన్ని రెండు అభివృద్ధి పదంలో నడిపిస్తున్నామని తెలియజేశారు.
ఈ కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు మహిళలు పాల్గొన్నారు.

## ఘనంగా జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాల వార్షికోత్సవం....

**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, (సాయి కౌశిక్), ఫిబ్రవరి 08,**
భద్రాచలం పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాలలో వార్షికోత్సవ కార్యక్రమం శనివారం ఘనంగా నిర్వహించారు. పాఠశాల కమిటీ చైర్పర్సన్ తోట మల్ల రమ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు పాఠశాల వార్షిక నివేదికను ప్రవేశపెట్టారు. 60 సంవత్సరాల చరిత్ర కలిగిన ఈ విద్యాసంస్థ ఎందరో ప్రతిభావంతులైన విద్యార్థులను తీర్చిదిద్దిందని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమానికి శాసనసభ్యులు తెల్లం వెంకట్రావు హాజరై మాట్లాడారు. దాతల సహకారం తో పాఠశాల మౌలిక వసతులు మెరుగుపడుతున్నాయని, జిల్లాలో ఈ పాఠశాలకు ప్రత్యేక గుర్తింపు ఉందని పేర్కొన్నారు. గత ఏడాది పదో తరగతిలో మంచి ఉత్తీర్ణత శాతం సాధించడం తో పాటు ఎన్ఎంఎంఎస్లో ఆరుగురు విద్యార్థులు ఎంపిక కావడం పాఠశాల ఘనతను తెలియజేస్తుందని అన్నారు. జిల్లా విద్యాశాఖ అధికారి నాగలక్ష్మి మాట్లాడుతూ విద్యార్థులు విద్యలో రాణించి ఉన్నత స్థానాలు అధిరోహించాలని ఆకాంక్షించారు. గత ఏడాది పదో తరగతిలో 569 మార్కులు సాధించిన వై.హాసినికి ప్రసాద్ రాజు రూ.10,116 నగదు బహుమతి అందజేశారు. ద్వితీయ స్థానం సాధించిన జ్ఞాన వికాసినికి రూ.5,016 ప్రోత్సాహక బహుమతి అందించారు.
రాష్ట్రస్థాయి వాలీబాల్ నందు ఎంపిక కాబడిన విద్యార్థిని ప్రనితికి అభినందనలు తెలియజేసిన ఎంఈఓ టి.రమ, అలాగే అన్ని తరగతుల్లో ప్రథమ స్థానం పొందిన విద్యార్థులకు మెమెంటోలు, రూ.35 వేల నగదు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం ఎస్ఐ స్వప్న, రామకృష్ణ. లయన్స్ క్లబ్ అధ్యక్షురాలు కమలా రాజశేఖర్, రోటరీ క్లబ్ అధ్యక్షురాలు వరలక్ష్మి, వాసవి క్లబ్ అధ్యక్షులు చారుగుల్ల శ్రీనివాసరావు, భద్రాచలం మహిళా సమితి వైస్ ప్రెసిడెంట్ కిరణ్ సింగ్, ఐటీసీ, పీఎస్పీడీ, సారపాక ప్రతినిధులు, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు



## “దయన్నకు చెబితే మంత్రికి చేరినట్టే.. పని జరిగినట్టే“

**వ్యూహకర్త.. విశ్వసనీయతకు నిలువెత్తు సాక్ష్యం!**
**ఈనెల 10న పొంగులేటి ‘మహాబలం‘ తుంబూరు దయాకర్ రెడ్డి జన్మదినం**
**సమస్య ఏదైనా.. దయన్నే పరిష్కార వేదిక...**

**సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం :** ఉమ్మడి ఖమ్మం జిల్లా రాజకీయ పటంలో ఆయనొక అజేయ శక్తి. ప్రతి పల్లెకూ ఆయన పేరు ఒక భరోసా. వ్యూహం ఆయన ఇంటి పేరు.. నమ్మకం ఆయన నైజం. తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డికి కవచంలా, ఆయన రాజకీయ సామ్రాజ్యానికి అపర చాణక్యుడిలా నిలుస్తున్న తుంబూరు దయాకర్ రెడ్డి జన్మదినం ఈ నెల 10వ తేదీ సందర్భంగా ప్రత్యేక కథనం.

**నమ్మకానికి మారుపేరు.. పొంగులేటి వెన్నంటే...**
బంధుత్వంలో మేనల్లుడే అయినా, బాధ్యతలో పొంగులేటి శ్రీనివాస రెడ్డికి నిలువెత్తు అండగా నిలిచారు దయాకర్ రెడ్డి. 2013లో పొంగులేటి రాజకీయ ప్రస్థానం మొదలైన నాటి నుండి కష్టకాలంలో నీడలా, విజయాల్లో తోడుగా ఉంటూ ఒక అచంచలమైన శక్తిగా ఎదిగారు. 2019లో పొంగులేటికి ఎంపీ టికెట్ దక్కకపోయినా, ఉమ్మడి జిల్లా రాజకీయాల్లో



ఆయన ప్రాభవం తగ్గకుండా క్షేత్రస్థాయిలో కేడర్ ను సమన్వయం చేయడంలో దయాకర్ రెడ్డి చూపిన చొరవ అసాధారణం. ఏ పార్టీలో ఉన్నా పొంగులేటి మాటే శిరోధార్యంగా భావించే దయాకర్ రెడ్డి, నేడు మంత్రి క్యాంపు కార్యాలయ ఇన్ చార్జి గా ఉమ్మడి జిల్లా రాజకీయాల్లో అత్యంత కీలక వ్యక్తిగా చక్రం తిప్పుతున్నారు.

**ఆత్మీయ సమరం.. విజయానికి వారధి...**
గత ప్రభుత్వ హయాంలో పొంగులేటి శ్రీనివాస రెడ్డి నిర్వహించిన ‘ఆత్మీయ సమ్మేళనాలు‘ ఉమ్మడి ఖమ్మం జిల్లా రాజకీయ చరిత్రను మలుపు తిప్పాయి. పొంగులేటి పిలుపునిచ్చిన ఈ సమ్మేళనాలను విజయవంతం చేయడంలో దయాకర్ రెడ్డి పాత్ర అమోఘం. ఉమ్మడి జిల్లాలోని పది నియోజకవర్గాల్లో ఏ చిన్న పల్లెను అడిగినా అక్కడి రాజకీయ సమీకరణాలు ఆయనకు అరచేతిలో వెన్నపూసలా సుస్పష్టం. ఏ మండలంలో ఎవరికి ఎంత పట్టుంది, ఎవరిని ఎప్పుడు చేరదీయాలి అనే విషయాల్లో ఆయన వేసిన పక్కా ప్లానింగ్ వల్లే ఆ సమ్మేళనాలు ప్రభంజనాన్ని సృష్టించాయి. అధికారుల అడ్డంకులు, రాజకీయ ఒత్తిళ్లను చాకచక్యంగా దాటుకుంటూ ఊరూరా పొంగులేటి వర్గాన్ని ఏకం చేయడంలో దయన్న చూపిన కార్యదక్షత అద్వితీయం.

**సమస్య ఏదైనా.. దయన్నే పరిష్కార వేదిక...**
సామాన్య కార్యకర్త నుంచి ప్రజల వరకు ఎవరికి ఏ కష్టం వచ్చినా గుర్తొచ్చే మొదటి పేరు దయాకర్ రెడ్డి. మంత్రి పొంగులేటి దృష్టికి ఏ విషయాన్ని తీసుకెళ్లాలన్నా ఆయనే ఒక బలమైన వారధి. సమస్య చిన్నదైనా, పెద్దదైనా ఓపికగా విని, దాన్ని మంత్రి దగ్గరకు చేర్చి పరిష్కారం అయ్యే వరకు వెన్నంటే ఉండి భరోసా కల్పించడం ఆయన ప్రత్యేకత. “దయన్నకు చెబితే మంత్రికి చేరినట్టే.. పని జరిగినట్టే“ అనే నమ్మకాన్ని ప్రజల్లో కలిగించారు. పాలేరు పట్టాభిషేకంలో కీలక పాత్ర పోషించిన ఆయన, నేడు అధికారానికి, సామాన్యుడికి మధ్య ఒక గట్టి వంతెనలా నిలుస్తున్నారు. అందుకే ఈ నెల 10న దయాకర్ రెడ్డి పుట్టినరోజును పురస్కరించుకుని ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఆయన అభిమానులు, పొంగులేటి అభిమానులు పండుగలా వేడుకలను నిర్వహించేందుకు సిద్ధమయ్యారు.

## తపస్ మెదక్ జిల్లా నూతన కమిటీలో చేగుంట మండల ఉపాధ్యాయులు

**ఫిబ్రవరి 08 (సీ కే న్యూస్) చేగుంట**
తపస్ నూతన మెదక్ జిల్లా కార్యవర్గ కమిటీ ఎన్నిక ఏడుపాయలలో ఎన్నుకోవడం జరిగింది. ఈ కమిటీకి చేగుంట మండలం నుండి జిల్లా ఉపాధ్యక్షురాలుగా బాలిశెట్టి రేఖ (జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చేగుంట), జిల్లా కార్యవర్గ సభ్యులుగా పట్లూరి యాదగిరి (ఎంపీపీఎస్ బాయ్స్ చేగుంట), జిల్లా సాంస్కృతిక విభాగం కన్వీనర్ గా దేశపతి కృష్ణమూర్తి (జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల రెడ్డిపల్లి), జిల్లా సేవా విభాగం కన్వీనర్ గా శీలం మల్లారెడ్డి (జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బోనాల), జిల్లా కార్యదర్శిగా సి . వి. సుమతి (ఎంపీపీఎస్ రెడ్డిపల్లి), జిల్లా మహిళా విభాగం ఉపాధ్యక్షురాలుగా బి. మంజులత (జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మక్కరాజుపేట్), హామరా విద్యాలయ హమారా తీర్ పర్యావరణ కో కన్వీనర్ గా పి. ప్రభాకర్ (జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల రెడ్డిపల్లి) ఎన్నికైనట్లు తపస్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు జిడ్డి ఎల్లం జాల సిద్దు తెలిపారు. ఎన్నికైన సభ్యులు సంఘ అభివృద్ధికి, ఉపాధ్యాయ సమస్యలు పరిష్కరించడంలో నిరంతరం కృషి చేస్తామన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చల్లా లక్ష్మణ్, చేగుంట మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు రావుల వెంకటేష్ తంగేళ్లపల్లి కృష్ణమూర్తి, తపస్ చేగుంట శాఖ మరియు పలువురు అభినందనలు తెలియజేశారు.



# నేడు భద్రాచలం తాసిల్దార్ కార్యాలయం నందు ప్రజావాణి.

## భద్రాచలం తాసిల్దార్ ధనియాల వెంకటేశ్వర్లు...

**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, (సాయి కౌశిక్),ఫిబ్రవరి 08,** భద్రాచలం మండల ప్రజలందరికీ తెలియజేయునది ఏమనగా, రేపు అనగా ది.09.02.2026 సోమవారం నాడు ఉదయం గం. 10:30 ని. ల నుండి మధ్యాహ్నం 1.00 గం. ల వరకు తహశీల్దార్ కార్యాలయం, భద్రాచలం నందు ప్రజావాణి కార్యక్రమం నిర్వహించబడునని భద్రాచలం తాసిల్దార్ ధనియాల వెంకటేశ్వర్లు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.

ఈ కార్యక్రమమునకు అన్ని శాఖల మండలా ధికారులు హాజరు అవుతున్నందున ప్రజలు, ఇట్టి కార్యక్రమమునందు మీ యొక్క సమస్యలను సంబంధిత శాఖల అధికారులచే దరఖాస్తులు స్వీకరించి పరిష్కారానికి కృషి చేయడం జరుగుతుందని

అందుకు ప్రజలందరూ తప్పని సరిగా ఈ ప్రజావాణికి వచ్చి దరఖాస్తులను సమర్పించాలని ఆయన తెలుపుతూ మండల ప్రజలు ఇట్టి అవకాశమును సద్వినియోగ పరచుకొనవలసినదిగా ఆయన కోరారు.



# భక్తుల కోలహాలం నడుమ గోదావరి మాత నదిహారతి...

## ఆలయ ఈవో దామోదర్ రావు...



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, (సాయి కౌశిక్), ఫిబ్రవరి 08,** భాను సప్తమి పర్వదినం రోజు సూర్య భగవానుడికి ప్రీతిపాత్రమైన దినమును పురస్కరించుకొని భక్తుల కోలహాలం జై జై దానాలతో భద్రాచలం గోదావరి మాత నదిహారతి పురోహితుల మంత్రోచ్ఛారణలతో అంగరంగ వైభవంగా జరిగిందని దేవస్థానం ఈవో దామోదర్ రావు అన్నారు. ఆదివారం శ్రీ సీతారామచంద్రస్వామి దివ్య క్షేత్రం భద్రాచలంలో గోదావరి కరకట్ట ప్రదేశాలలో జరిగిన నదీహారతి కార్యక్రమములో జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అధికారిక పనులపై వెళ్లి అందుబాటులో లేనందున ఆయన సూచనల మేరకు నదీ హారతి కార్యక్రమంలో పాల్గొనడం జరిగిందని ఆయన అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి మనిషి ఉదయం దయనందన కార్యక్రమాలు ముగించుకొని వీలును బట్టి గంగా స్నానం ఆచరించి సూర్య భగవానునికి నమస్కరించి, అనంతరం ఇంట్లో పూజా కార్యక్రమాలు చేసుకుంటారని అన్నారు. ఈ రోజు నదిహారతికి ఒక విశిష్టత ఉందని, భాను సప్తమి పర్వదినం సూర్య భగవానుడికి అతి ప్రీతిపాత్రమైన రోజున శ్రీ సీతారామచంద్రస్వామి కొలువై ఉన్న ప్రదేశంలోని గోదావరి తీరంలో సాయంత్రం ఐదు గంటలకు భద్రాచలంలోని శ్రీ సరస్వతి శిశు మందిర్ చిన్నారులతో ప్రత్యేక భజన కార్యక్రమం మరియు భక్తి గీతాలతో భక్తుల జై శ్రీ రామాయన మహా అని శ్రీరామ స్మరణతో గోదావరి నదికి భద్రాద్రి బ్రాహ్మణ పురోహిత సంఘం అధ్యక్షులు రామ వజ్జల రవికుమార్ ఆధ్వర్యంలో గోదావరి హారతి నిర్వహించడం చాలా సంతోషంగా ఉందని, దేశ విదేశాల నుండి వచ్చే భక్తులు నదిహారతి కార్యక్రమంలో పాల్గొని పునీతులు అవుతున్నారని అన్నారు.

అనంతరం పురోహితులు గోదావరి హారతి విశేషాలను ముందుగా వినిపించి, గణపతి పూజ, జైశ్రీరామ్ అలంకారంలో 108 ప్రమిదలతో దీపోత్సవం భక్తులనే ప్రుశింప చేసి పూజా ద్రవ్యాలతో గోదావరి నదికి అష్టోత్తర శతనామార్చన చేశారని, పురోహితులు శ్రీరామ అష్టోత్తరం పటిస్తుండగా ఓం శ్రీ రామాయన మహా అంటూ108 సార్లు భక్తులచే శ్రీరామ నామ భజన అనంతరం ముందుగా సీతారామచంద్రస్వామి వారికి12 సార్లు హారతి ఇచ్చిన ఆనంతరం గోదావరి నదికి 21 సార్లు హారతిఇవ్వడం జరిగిందని, లోక కళ్యాణార్థం ప్రతి ఆదివారం నిర్వహిస్తున్న ఈ మహాత్కార్యంలో గ్రామస్తులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని, రామాను గ్రహంతో గోదావరి మాత ఆశీస్సులు పొందుతున్నారని ఆయన అన్నారు. అనంతరం శాంతి మంత్ర పఠనం జరిపి, భద్రాచలం పి వి ఎస్ ఎన్ రెడ్డి కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో పులిహోర ప్రసాదం, నైవేద్యం, శనగలు భక్తులకు పంపిణీ చేయడం జరిగిందని, నదిహారతి కార్యక్రమానికి పూజా సామాగ్రి బట్టల షాప్ అసోసియేషన్ భద్రాచలం వారు అందించారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం తాసిల్దార్ ధనియాల వెంకటేశ్వర్లు, జిపిఈఓ శ్రీనివాసరావు, పురోహితులు సురేష్ వర్మ, పవన్ కుమార్ వర్మ, అశోక్ కుమార్, కృష్ణమాచార్య, కారంబరీ కృష్ణ శర్మ, రామా చార్యులు, తేజ, సామెతి శేషాచార్యులు, స్వచ్ఛంద సంస్థలు, భద్రాద్రి కా మహారాజు ప్రతినిధులు మరియు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# రామయ్య సన్నిధిలో ఐటిడిఏ పిఓ కుమారునికి అన్నప్రాసన..



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, (సాయి కౌశిక్),ఫిబ్రవరి 08,** మా జేష్ట పుత్రుడు అదృత్ ఆవన్ అన్నప్రాసన శ్రీ సీతారామచంద్రస్వామి సన్నిధిలో నిర్వహించడం జరిగిందని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ అన్నారు. ఆదివారం నాడు ఐటిడిఏ పీవో రాహుల్ మరియు శ్రీమతి మనిషా రాహుల్ దంపతులు తన కుమారుడి అన్నప్రాసన చేయించడానికి దేవస్థానానికి వచ్చిన పిఓ దంపతులకు దేవస్థానం పర్యవేక్షకుడు అర్చక స్వాములు ఘనంగా స్వాగతం పలికి వరి వట్టం అందజేసి ఆశీర్వచనాలతో ఘనంగా అన్నప్రాసన కార్యక్రమాన్ని నిర్వహించారు. అన్నప్రాసన కార్యక్రమం కాగానే పిఓ దంపతుల చేత గర్భగుడిలో ప్రత్యేక పూజలు నిర్వహించి, లక్ష్మీ తాయారామ్మ వారిని, శ్రీ ఆంజనేయస్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం పిఓ మాట్లాడుతూ శ్రీ సీతారామచంద్ర స్వామి కొలువై ఉన్న భద్రాచలంలో తన కుమారునికి అన్నప్రాసన కార్యక్రమం చేయడం చాలా సంతోషంగా ఉందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం శాసనసభ్యులు సతీమణి ప్రవీణ, డాక్టర్ రేపాక సాత్విక, మాధవి అర్చక స్వాములు తదితరులు పాల్గొన్నారు.

## తొమ్మిదవ వార్డు అభివృద్ధి నా ప్రధాన ధ్యేయం

**9వ వార్డు కౌన్సిల్ అభ్యర్థి బొంతల నర్సింగ్ .**



**సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు ఫిబ్రవరి 8.** యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో భువనగిరి మున్సిపాలిటీ తొమ్మిదవ వార్డు కౌన్సిలర్ బొంతల నర్సింగ్ రావు ప్రచారంలో భాగంగా.

తొమ్మిదో వార్డు ఓటర్లతో ప్రజలతో భారీగా ర్యాలీ నిర్వహిస్తూ ఇంటింటికి గడపగడపకు తిరుగుతూ 9వ వార్డు లో ఉన్న సమస్యలు అన్నిటిని తీర్చుతానని. 9వ వార్డు అభివృద్ధే నా ప్రధాన లక్ష్యమని అందరికి అందుబాటులో ఉంటానని మీడియా ద్వారా కోరుతూ చేయ గుర్తుపై ఓటు వేసి ఆశీర్వదించాలని ప్రచారం నిర్వహించినారు. జిల్లా నాయకులు డిసిసి ఉపాధ్యక్షులు వాకిటి అనంతరెడ్డి భువనగిరి కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు మరియు వలిగొండ మండల నాయకులు కుంభం విద్యాసాగర్ రెడ్డి కూడా ఈ ప్రచారంలో పాల్గొన్నారు.

## సిపిఐ అభ్యర్థుల గెలుపును ఏ శక్తి అడ్డుకోలేదు

### డబ్బు రాజకీయాలకు చెక్ పెడదాం.

### జనరంజక పాలనకు సిపిఐ అభ్యర్థులను గెలిపిద్దాం.

### ఇంటింటికీ చేరిన ఎర్రబాట ప్రచారం.

### సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్.కె. సాబీర్ పాషా.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్), ఫిబ్రవరి 08,** కొత్తగూడెం : కొత్తగూడెం కార్పొరేషన్'కు జరుగుతున్న పాలకవర్గం ఎన్నికల్లో సిపిఐ అభ్యర్థుల గెలుపులి ఏ శక్తి అడ్డుకోలేదని, డబ్బు రాజకీయాల కు ఈ ఎన్నికలు చెక్ పెట్టనున్నాయని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆదివారం కొత్తగూడెం పట్టణ పరిధిలోని 53, 59, 60, 15, 49 డివిజన్లలో జరిగిన ఇంటింటి ప్రచారం, రోడ్ షోల్లో పాల్గొన్నారు. ప్రధాన సెంటర్లలో జరిగిన సమావేశాల్లో మాట్లాడారు. ఎన్నికల ముందు ప్రత్యక్షమయ్యే నాయకులతో ప్రజలకు ఒరిగేదేమీలేదని, వారి మోసపూరిత మాటలు, శుష్కవాగ్దానాలు నమ్మి మోసపోవద్దన్నారు. వందేళ్లుగా ప్రజల మధ్యవుంది సేవలందిస్తున్న సిపిఐని ప్రజలు ఆదరించి స్థానిక ఎమ్మెల్యే కూనంనేని సహకారంతో మరింత అభివృద్ధిని సాధించుకునేందుకు విజ్ఞతతో ఓటు వేయాలన్నారు.

జనరంజక పాలన సిపిఐతోనే సాధ్యమని స్పష్టం చేశారు. కార్యక్రమంలో అభ్యర్థులు బండి నర్సింహా, ఇమ్రాన్ మహమ్మద్, బేత అనంతలక్ష్మి, కనుకుంట్ల శాంతి, బోయిన విజయ్ కుమార్, పట్టణ నాయకులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి బర్త్ డే లో పాల్గొన్న అభిమానులు నాయకులు.



**సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు ఫిబ్రవరి 8.** యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో ఎమ్మెల్యే కుశీబం అనిల్ కుమార్ రెడ్డి బర్త్ డే లో పాల్గొన్న వలిగొండ మండలం నాయకులు అభిమానులు పాల్గొని ఎమ్మెల్యే ను శాలువాతో సన్మానం చేసి బర్త్డే శుభాకాంక్షలు తెలిపినారు. బర్త్ డే వేడుకలో పాల్గొన్నవారు. పాశం సత్తిరెడ్డి చెరుకు శివయ్య గౌడ్ బత్తిని లింగయ్య కాసుల వెంకన్న కొండూరు సాయి నందనం మాజీ సర్పంచి నాగేల్లి మాధవి సత్యనారాయణ సికె న్యూస్ ప్రెస్ రిపోర్టర్ గొలనుకొండ బాలరాజు వలిగొండ మండలం.

## మన వార్డు మన అభివృద్ధి అదేనా ధ్యేయం.

**8వ వార్డు అభ్యర్థి ఇట్టబోయిన సబితా గోపాల్.**



**సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు ఫిబ్రవరి 8.** యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో బోనగిరి మున్సిపాలిటీ ఎనిమిదో వార్డు టిఆర్ఎస్ పార్టీ బలపరిచిన కౌన్సిలర్అభ్యర్థి ఇట్ట బోయిన సబితా గోపాల్ ఈరోజు 8వ వార్డులో భారీగా మహిళలతో ర్యాలీ నిర్వహిస్తూ.

ఇంటింటికి గడపగడపకు తిరుగుతూ ప్రచారంలో భాగంగా అందరినీ కలుసుకుంటూ మీ అమూల్యమైన ఓటు కారు గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని, వార్డుపై నాకు అన్ని విధాలుగా అవగాహన ఉన్నదని ఎనిమిదో వార్డు అభివృద్ధి ప్రధాన ధ్యేయంగా నడుచుకుంటాన, వార్డులో ఉన్న అన్ని సమస్యలు తీర్చుతానని,కోరుతూ ప్రచారం మహిళలతో ఓటర్లతో నిర్వహించినారు.

## 12వ వార్డును అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తాను.

నా వార్డు అభివృద్ధి నా లక్ష్యం.

**12వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థి తోటకూరి విజయలక్ష్మి వెంకటేష్ యాదవ్.**



**సీ కే న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు ఫిబ్రవరి 8.** యాదాద్రి భువనగిరి జిల్లా బోనగిరి మున్సిపాలిటీ 12వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థి బోనగిరి కాంగ్రెస్ పార్టీ బలపరిచిన తోటకూరి విజయలక్ష్మి వెంకటేష్ యాదవ్ ప్రచారంలో భాగంగా.

భువనగిరిలో భారీగా ర్యాలీ నిర్వహిస్తూ 12వ వార్డు లో ఉన్న ఓటర్లను కలుసుకుంటూ.

ఇంటింటికి గడపగడపకు తిరుగుతూ, చేయి గుర్తుపై ఓటు వేసి నన్ను ఆశీర్వదించి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరుతూ 12వ వార్డు అభివృద్ధి నా ధ్యేయం అనే లక్ష్యంతో 12వ వార్డులో ప్రచారం నిర్వహించినారు.

## 26వ వార్డు ను అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తాను..

**26వ వార్డు కౌన్సిల్ అభ్యర్థి సింగనబోయిన నరసింహ యాదవ్.**



**సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు ఫిబ్రవరి 8.** యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో భువనగిరి కాంగ్రెస్ పార్టీ బలపరిచిన భువనగిరి మున్సిపాలిటీ 26వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థి సింగన బోయిన నరసింహ యాదవ్ ఈరోజు 26వ వార్డులో భారీగా ర్యాలీ 500 మంది ఓటర్లతో మహిలలతో ర్యాలీ నిర్వహిస్తూ.

ఇంటింటికి గడపగడపకు తిరుగుతూ చేయ గుర్తుపై ఓటి వేసి నన్ను ఆశీర్వదించి గెలిపించాలని. కాలనీ సమస్యలు అన్ని నా సమస్యలుగా భావించి మీకు అందుబాటులో ఉంటూ 26వ వార్డును అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తానని ప్రచారం లో ముందుకు దూసుకెళ్తున్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసిన డిసిసి ఉపాధ్యక్షులు వాకిటి అనంత రెడ్డి



**సీకే న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు ఫిబ్రవరి 8.** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం అరూర్ గ్రామంలోనీ బీసీ కాలనీలో ఈరోజు బొడ్డు నరేష్ గౌడ్ అనారోగ్యంతో మరణించారు.వారి కుటుంబానికి ప్రగడ సానుభూతి తెలియజేస్తూ 5000 రూపాయలు ఆర్థిక సహాయంనీ డిసిసి ఉపాధ్యక్షులు వాకిటి అనంత రెడ్డి వారి కుటుంబసభ్యులకు అందజేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సుక్క ముత్యాలు,గ్రామ శాఖ అధ్యక్షుడు బుర్ర నరసింహ,బండారి చిన్న నర్సింహ రెడ్డి,దామెర అంజయ్య,సురకంటి నాగార్జునరెడ్డి,చందర్,నల్ల నవీన్,లక్ష్మణ్,రవి, మచ్చగిరి,మణి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపాలిటీల్లో పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ ప్రక్రియ విజయవంతంగా పూర్తి.

### జిల్లా ఎన్నికల అధికారి జితేష్ వి. పాటిల్.




**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్), ఫిబ్రవరి 08,**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో మున్సిపాలిటీలు మరియు మున్సిపల్ కార్పొరేషన్‌లకు నిర్వహించిన 2వ సాధారణ మున్సిపల్ ఎన్నికల సందర్భంగా, ఎన్నికల విధుల్లో పాల్గొన్న అధికారులు, ఉద్యోగులు మరియు సహాయక సిబ్బందికి ఏర్పాటు చేసిన ఫెసిలిటేషన్ సెంటర్లలో పోస్టల్ బ్యాలెట్ ద్వారా చేపట్టిన ఓటింగ్ ప్రక్రియను విజయవంతంగా పూర్తి చేసినట్లు జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ తెలిపారు.జిల్లాలోని పట్టణ స్థానిక సంస్థల పరిధిలో పోస్టల్ బ్యాలెట్‌కు సంబంధించి ఫారమ్‌౩×ం స్వీకరణ, పోస్టల్ బ్యాలెట్ పేపర్ల జారీ, ఓటింగ్ నిర్వహణ తదితర అన్ని దశలను ఎన్నికల కమిషన్ మార్గదర్శకాల మేరకు పకడ్బందీగా అమలు చేసినట్లు ఆయన పేర్కొన్నారు.ఇల్లందు మున్సిపాలిటీ పరిధిలో మొత్తం 23 పోస్టల్ బ్యాలెట్ పేపర్లు ఫెసిలిటేషన్ సెంటర్ ద్వారా జారీ చేయగా, వాటిలో 22 బ్యాలెట్లు సేవా ఓటర్లకు అందజేయడం జరిగింది. ఈ ప్రక్రియలో మొత్తం 23 మంది పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కును వినియోగించుకోగా, ఇందులో 13 మంది పురుషులు, 10 మంది మహిళలు ఉన్నారు.అశ్వారావుపేట మున్సిపాలిటీ పరిధిలో మొత్తం 27 పోస్టల్ బ్యాలెట్ పేపర్లు జారీ చేయబడగా, అందులో 27 మంది సేవా ఓటర్లు పోస్టల్ బ్యాలెట్ ద్వారా తమ ఓటు హక్కును వినియోగించారు. ఇందులో 12 మంది పురుషులు, 15 మంది మహిళలు పాల్గొన్నారు.కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో మొత్తం 110 పోస్టల్ బ్యాలెట్ పేపర్లు జారీ చేయబడగా, అందులో 110 మంది సేవా ఓటర్లు పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కును వినియోగించారు. వీరిలో 63 మంది పురుషులు, 47 మంది మహిళలు ఉన్నారని జిల్లా ఎన్నికల అధికారి తెలిపారు.పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ ప్రక్రియను పూర్తిగా పారదర్శకంగా, ప్రశాంత వాతావరణంలో, ఎన్నికల నిబంధనలకు అనుగుణంగా విజయవంతంగా పూర్తి చేసినట్లు జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ స్పష్టం చేశారు.

## తిర్లాపురం గ్రామంలో రోమన్ కేథలిక్ చర్చిలో సామాన్య ఐదో ఆదివారం స్వస్థత ప్రార్ధన



**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.** చింతకాని మండలం తిర్లాపురం గ్రామంలోని ఆదివారం.రోమన్ క్యాథలిక్ చర్చిలో స్వస్థత ప్రార్ధన ఘనంగా నిర్వహించారు ఈ ప్రార్ధనలో సంఘస్థలందరూ కలిసి పాటలు ద్వారా దేవుని మహిమ పరిశి యేసు బోధనలో మీ భోజనమును ఆకలిగొనిన వారికి వడ్డింపుడుఇల్లువాకిలి లేనివారికి ఆశ్రయమిండు బట్టలులేనివారికి దుస్తులిండుమీ బంధువులకు సహాయము నిరాకరింపకుడువ్యాధిగ్రస్తులను స్వస్థపరపుడు మరణించిన వారిని జీవముతో లేపుడు కుష్ఠరోగులను శుద్ధులను చేసి దయ్యములను ఎల్లగొట్టుడు దేవుడని, ప్రతి ఒక్కరూ మానవసేవే మాధవసేవ అని భావించి ఉన్నంతలో తోటివారికి సేవ చెయ్యాలని సంఘస్తులుకు వివరించారు ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ చాపలమడుగు వీరబాబు పంతులు జయరాజు యువతీ, యువకులు,సంఘస్తులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు

## నూతన వస్త్రాలంకరణ వేడుకల్లో పాల్గొన్న చింతకాని సర్పంచ్ కిలారు మనోహర్

### ప్రెస్ క్లబ్ అధ్యక్షులు లిలింగం రాంబాబు.



**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.** అదివారం నాడు ఖమ్మం లో జరిగిన దిశ రిపోర్టర్ వెన్నబోయిన సురేందర్ మేన కోడలు, అల్లుడు లింగం వేణు-స్వప్న దంపతుల పిల్లల నూతన వస్త్రాలంకరణ వేడుకల లో పాల్గొన్న చింతకాని సర్పంచ్ కిలారు మనోహర్ బాబుచింతకాని మండల ప్రెస్ క్లబ్ అధ్యక్షులు లింగం రాంబాబు,ప్రెస్ క్లబ్ కార్యదర్శి చిట్టూరి నరేష్,నారపోగు రామకృష్ణ మాతంగి నాగఓరాజు అలవాలా వెంకటనర్సయ్య, కిలారు బాబురావు మీకనబోయిన రాంబాబు షేక్ జానిమియా ఆడెపు శ్యామ్ లు కార్యక్రమంలో పాల్గొని చిన్నారులను ఆశీర్వదించారు.

# కార్పోరేషన్ సమగ్రాభివృద్ధి సిపిఐతోనే సాధ్యం





> అభివృద్ధిని చూసి ఓటేయ్యండి.
> ప్రతీ గడపకు సంక్షేమ ఫలాలు అందిస్తాం.
> ప్రలోభాలతో సిపిఐని ప్రజల నుండి దూరం చేయలేరు.
> కార్పోరేషన్ తొలిపీఠం సిపిఐ దే.
> కూనంనేని.

**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్), ఫిబ్రవరి 08,** కొత్తగూడెం : సిపిఐ అభ్యర్థులను గెలిపించడం ద్వారా కార్పోరేషన్ సమగ్రాభివృద్ధి సాధ్యమవుతుందని, అవినీతి రహిత పాలన కేవలం కమ్యూనిస్టులతోనే చేకూరుతుందని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, ఎంఎల్ఎ కూనంనేని సాంబశివరావు అన్నారు. కార్పోరేషన్ ఎన్నికల్లో భాగంగా ఆదివారం 26,50,54 డివిజన్లలో విస్తృత ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కూనంనేని తో పాటు అభ్యర్థులకు మహిళలు హారతులు పట్టి అడుగడుగునా ఘన స్వాగతం పలికాలు. అభ్యర్థుల విజయాన్ని కాంక్షిస్తూ కూనంనేని మాట్లాడుతూ తనను రెండు సార్లు ఎంఎల్ఎ గా ఆశీర్వదించారని, పెద్ద ఎత్తున అభివృద్ధి నిధులను తెచ్చి ఈ ప్రాంతాభివృద్ధికి పాటుపడుతున్నట్లు తెలిపారు. ప్రతీ గడపకు సంక్షేమ ఫలాలు అందిస్తున్నామని చెప్పారు. కమ్యూనిస్టులతో సమగ్రాభివృద్ధి సాధ్యమని, సిపిఐ అభ్యర్థుల గెలుపు ద్వారా కార్పోరేషన్పై ఎర్రజెండా ఎగురవేద్దామన్నారు. నిత్యం ప్రజలతో ఉండే వారికే ప్రజా సమస్యల పై పట్టు ఉంటుందని, వాటి పరిష్కారానికి పోరాటాలు చేస్తారని, ఓట్లు అడిగేందుకు ఎన్నికల సమయంలో కొందరు వస్తుంటారని, వారు మాయమాటలు చెప్పి ప్రలోభాలకు గురిచేసేందుకు ప్రయత్నిస్తారని, అలాంటి వారి పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఓట్ల కోసం వచ్చే వారు ఎన్నికలు పూర్తయిన తర్వాత మళ్లీ కనిపించరని, సమస్యల కోసం విన్నవించుకుందామన్నా కనీసం ముఖం కూడా చూపించరన్నారు. పదువులున్నా లేకున్నా ప్రజలతో నిత్యం ఉండేది ఎర్రజెండానే అని, ఆ ఎర్రజెండాను కార్పోరేషన్ పై ఎగురవేయడం ద్వారా ప్రజలకు సుపరిపాలన అందుతుందన్నారు. ఎవరు ఎన్ని మాయమాటలు చెప్పినా ప్రజల నుండి ఎర్రజెండాను ఎవ్వరూ దూరం చేయలేరని తెలిపారు. కార్పోరేషన్ కావడం ద్వారా ఎన్నో ఉపయోగాలు ఉన్నాయని, యువతకు ఉపాధి అవకాశాలు పెరుగుతాయని, ఉద్యోగులకు జీతాలు పెరుగుతాయని, పరిశ్రమలు రావడంతో ఆర్థిక శక్తి మెరుగు పడుతుందని, ఇది ఈ ప్రాంతానికి వరమని చెప్పారు. ఈ ఎన్నికలు అహంకారానికి ఆత్మ గౌరవానికి మధ్య జరగుతున్నాయని, ఎవరు ఎన్ని జిమ్మిక్కులు చేసినా కార్పోరేషన్ పై ఎగిరేది ఎర్రజెండానే అన్నారు. ఈ కార్యక్రమాల్లో అభ్యర్థులు దాసరి శ్రీనివాస్, ఎర్ర లింగేశ్వర్, పల్లపోతు భాగ్యలక్ష్మీ, సిపిఐ నాయకులు కందుల భాస్కర్, కంచర్ల జమలయ్య, మునిగడప వెంకటేశ్వర్లు, భూక్య శ్రీను, గెద్దాడు నగేష్, నేరెళ్ల రమేష్ తో పాటు తదితరులు పాల్గొన్నారు

## ఎమ్మెల్యే శంకర్ అన్న ఆధ్వర్యంలో ప్రగతి పథంలో ముందుకు సాగుతున్న షాద్ నగర్

> కాంగ్రెస్ అభ్యర్ధి నజీయా బేగం సర్వర్ పాషాకు మద్దతుగా 17వ వార్డులో జోరుగా ఎన్నికల ప్రచారం
> కేశంపేట మండలం మాజీ జెడ్పిటిసి తాండ్ర విశాల శ్రవణ్ రెడ్డి



**సి కే న్యూస్ షాద్ నగర్:ఫిబ్రవరి 8** మున్సిపల్ ఎన్నికల్లో భాగంగా షాద్ నగర్ 17వ వార్డులో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నాజియా బేగం సర్వర్ పాషా ను గెలిపించాలని ఓటర్ మహాశయులను అభ్యర్థిస్తూ ముమ్మరంగా ప్రచారం నిర్వహించిన కేశంపేట మాజీ జెడ్పిటిసి విశాల శ్రవణ్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షురాలు అనసూయమ్మ, మహిళా కాంగ్రెస్ నాయకురాలు నుస్రత్, అలియా సుల్తానా మరియు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, వార్డు సభ్యులు. ఈ సందర్భంగా వార్డు వ్యాప్తంగా ఇంటింటి ప్రచారాన్ని కొనసాగించారు. వార్డులోని వివిధ కాలనీల్లో పర్యటించి ప్రజలతో మమేకమై మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ ప్రజల పక్షానే నిలుస్తుందని, ప్రజల విశ్వాసమే తమకు అసలైన బలమని వారు స్పష్టం చేశారు. ఈ సందర్భంగా కాలనీ వాసులు ఎదుర్కొంటున్న సమస్యలకు ప్రాధాన్యత ఇస్తూ దశలవారీగా పరిష్కారాలు చూపుతామన పేర్కొన్నారు.

# ప్రతిభకు కేరాఫ్ ఇండియన్ హెడ్స్ పాఠశాల

- ఇటు విద్యలో.... అట్టు క్రీడారంగంలో సత్తా చాటుతున్న ఇండియన్ హెడ్స్ పాఠశాల
- చదరంగం టోర్నమెంట్ నిర్వహణ ప్రతిభ చాటిన విద్యార్థులకు ట్రోఫీలు, బహుమతులు ప్రధానం
- క్రీడా రంగాన్ని ప్రోత్సహించేందుకే చెస్ చదరంగం టోర్నమెంట్ నిర్వహించాం
- ఇండియన్ హైడ్స్ పాఠశాల చైర్మన్ భువనేశ్వర్ ద్రాక్షాయణి
- ముఖ్యఅతిథిగా హాజరైన ఎంఈఓ మనోహర్
- విద్యార్థుల్లో క్రీడ నైపుణ్యాన్ని వెలికి తీసేందుకు తల్లిదండ్రులు కూడా ప్రోత్సహించాలి.
- చదరంగం మాస్టర్ వాన రాసి జగన్ సూచన



**సి కే న్యూస్ షాద్ నగర్:ఫిబ్రవరి 8** విద్యతో పాటు క్రీడలకు సమాన ప్రాధాన్యత ఇస్తూ విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి కృషి చేస్తున్న ఇండియన్ హెడ్స్ పాఠశాల మరోసారి తన ప్రత్యేకతను చాటుకుంది.పాఠశాల ఆధ్వర్యంలో నిర్వహించిన చదరంగం (చెస్) టోర్నమెంట్ విద్యార్థుల్లో దాగి ఉన్న మేధస్సును వెలికితీసే వేదికగా నిలిచింది.పాఠశాల ఛైర్మెన్ భువనేశ్వర్ ,ద్రాక్షాయణి , మేనేజింగ్ డైరెక్టర్ సజ్జల మహేశ్వర్, విశ్వేశ్వర్, జగదీశ్వర్ అధ్యక్షతనతో చదరంగం టోర్నమెంట్ నిర్వహించారు.ప్రిన్సిపాల్ సునీత అధ్యక్షతన వహించారు.మండల విద్యా అధికారి (ఎంఈఓ) మనోహర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అండర్8 నుంచి అండర్16 వయస్సు గల దాదాపు 120 మంది విద్యార్థులు పోటీల్లో పాల్గొని ఉత్సాహంగా తలపడ్డారు. ప్రతి మ్యాచ్‌లో తెలివితేటలు, వ్యూహాత్మక ఆలోచన, ఏకాగ్రతతో ఆడుతూ చిన్నారులు తమ ప్రతిభను చాటుకున్నారు.విద్యార్థుల ఆటతీరును చూసి తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు ఆనందం వ్యక్తం చేశారు. చదరంగం వంటి మేధో క్రీడలు పిల్లల్లో ఆలోచనా శక్తి, నిర్ణయ సామర్థ్యం, ఏకాగ్రతను పెంపొందిస్తాయని చెస్ మాస్టర్ వాన రాసి జగన్ సూచించారు. విద్యార్థుల్లో క్రీడా నైపుణ్యాన్ని వెలికి తీయడానికి తల్లిదండ్రులు కూడా ప్రోత్సహించాల్సిన అవసరం ఉందన్నారు.ఈ సందర్భంగా మేనేజింగ్ డైరెక్టర్ విశ్వేశ్వర్ మాట్లాడుతూ...క్రీడా రంగాన్ని ప్రోత్సహించేందుకే చదరంగం టోర్నమెంట్ నిర్వహించాం. విద్యతో పాటు క్రీడల్లోనూ పిల్లలు రాణిస్తేనే వారి భవిష్యత్ బలపడుతుంది. విద్యార్థుల సమగ్ర అభివృద్ధి మా లక్ష్యం అని తెలిపారు. ఎంఈఓ మనోహర్ మాట్లాడుతూ...పాఠశాల చేపడుతున్న కార్యక్రమాలను అభినందించారు, ఇలాంటి పోటీలు విద్యార్థుల్లో పోటీ భావనను పెంపొందిస్తాయని అన్నారు. చదరంగం క్రీడాతో ఆలోచనఆత్మక నిర్ణయాలు, మేధాశక్తి పెంపొందుతుందని, విద్యార్థులకు ఒత్తిడికి గురి కాకుండా చదరంగం మేలు చేస్తుందని గుర్తు చేశారు.పోటీల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విజేతలకు ట్రోఫీలు, ప్రశంస పత్రాలు అందజేసి సత్కరించారు.విజేతలను అభినందిస్తూ పాఠశాల నిర్వాహకులు మరింత ప్రోత్సాహం అందిస్తామని హామీ ఇచ్చారు.విద్యా రంగంలోనే కాక క్రీడారంగంలోనూ ప్రతిభకు కేరాఫ్ అడ్రస్‌గా ఇండియన్ హెడ్స్ పాఠశాల నిలుస్తోందని తల్లిదండ్రులు అభిప్రాయం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు మరియు సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు పంపిణీ



**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.** పొద్దుటూరు గ్రామానికి చెందిన. మొగిలి. శ్రీనుకి. ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క సిఫారసు మేరకు. మంజూరైన. ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కును.చింతకాని మండల కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి కూరపాటి కిషోర్ ఆధ్వర్యంలో. చెక్కుని వారికి అందజేయడం జరిగింది ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కును. మంజూరు చేయించిన. బట్టి విక్రమార్క కి. మొగిలి శ్రీను వారి కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలియజేసినారు.

ఈ కార్యక్రమంలో


మాజీ ఉపసర్పంచ్. వేల్పుల కోటయ్య చాపల సొసైటీ అధ్యక్షుడు. మొగిలి ముత్తయ్య. మాజీ వార్డ్ మెంబర్ చల్ల వెంకట్ రాములు. సీనియర్ కాంగ్రెస్ నాయకుడు. మూత్రపు వెంకటేశ్వర్లు అజ్మీర్ నాగేశ్వరావు మొగిలి నరేష్. రేళ్ళ తిరపయ్య. తదితర గ్రామ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు

# పదేళ్లు పాలించి పదుల సార్లు ఇదిగో అదిగో అన్న డబుల్ రోడ్డు

**ఇప్పుడు మేమే తెచ్చాము అని చెప్తున్న బిఆర్ఎస్ నాయకుల మాటలు హాస్యాస్పదం**

**: మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు యాస లక్ష్మా రెడ్డి**






**సి.కె న్యూస్ ఆత్మకూరు ఎం రిపోర్టర్ షేక్ అజీజ్** ఆత్మకూరు ఎం: గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో సెంట్రల్ లైటింగ్ తో పాటు డబుల్ రోడ్డు ఇదిగో వచ్చే అదిగో వచ్చే అని పదుల సార్లు పలు వార్త పత్రికలలో రాతలు రాయించుకొని ఇప్పుడు మేమే రోడ్డు వేయిస్తున్నట్లు, కలెక్టర్ గారి నిధులతో వేయిస్తున్నట్లు వాట్సాప్ లలో మెసేజ్ లు, పలు వార్తా పత్రికలలో వార్తలు రాయించుకోవడం సిగ్గు చేటు , కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకుల విజ్ఞప్తి మేరకు ప్రభుత్వ విప్ ఆలేరు శాసనసభ్యులు శ్రీ బీర్ల అయిలయ్య గారి సహకారంతో గత సంవత్సరం 2025 జనవరి లోనే 175 లక్షల నిధులతో రోడ్డు పనులను ప్రారంభించుకోవడం జరిగింది. అయితే రోడ్డు పనులలో భాగంగా హై స్కూల్ నుంచి ప్రస్తుత సర్పంచ్ బీసు ధనలక్ష్మి చందర్ గారి ఇంటి వద్దకు రోడ్డు పై వర్షం నీళ్ళు నిలుస్తాయని అందుకోసం సీసీ వేయాలని అధికారుల సూచన మేరకు ఎస్టిమేషన్ పెంచుతూ సీసీ రోడ్డు కోసం అదనంగా ఐవీ=ఖీ నిధుల ద్వారా మరో 80 లక్షల రూపాయల నిధులను ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య గారి సహకారంతో మంజూరి ఇప్పించడం జరిగింది దానికి మేమే నిధులు తెప్పించి రోడ్డు వేయిస్తున్నట్లు, గౌరవ ఎమ్మెల్యే గారి దగ్గరి గౌరవ కలెక్టర్ గారి దగ్గరికి వెళ్లి తామే నిధులు తెచ్చినట్లు మేమే రోడ్డు ప్రారంభిస్తున్నట్లు ఫోటోలు పెట్టి తప్పుడు మెసేజ్ లు వార్తలతో జనాలను తప్పు తోవ పట్టించడం సరైనది కాదని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు యాస లక్ష్మా రెడ్డి గారు మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ ముద్దసాని సిద్దులు, జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి బాషబోయిన పాపయ్య, మండల సర్పంచుల ఫోరం అధ్యక్షులు కల్వకుంట్ల ఉపేందర్ రెడ్డి, మాజీ ప్యాక్స్ చైర్మన్ జిల్లాల శేఖర్ రెడ్డి, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పోతగాని మల్లేశం, మాజీ ప్యాక్స్ డైరెక్టర్ నోముల వెంకట్ రెడ్డి, మండల మత్స్య సహకార అధ్యక్షులు ఎద్దు వెంకటేశ్వర్లు,మాజి దేవస్థాన చైర్మన్ దొంతరబోయిన భాస్కర్, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు చిత్తర్ల అనిల్, నాయకులు కొమిరెల్లి నర్సి రెడ్డి,సుంకరి నిరంజన్, బెజ్జరబొయిన సాయి తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాభివృద్ధి దైవసేవలో వారియర్స్ యూత్



**సికె న్యూస్ మోత్కూర్ ప్రతినిధి** వల్లందాస్ నవీన్ వారియర్స్ యూత్ ఆధ్వర్యంలో పనకబండ గ్రామంలోని శివాలయం, రామాలయం,శ్రీ ఆంజనేయస్వామి ఆలయాల ప్రాంగణంలో మరియు గర్భగుడిలలో ఫ్లడ్ లైట్స్ ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు మాకు అభినందనలు తెలియజేయడం మాలో కొత్త ఉత్సాహాన్ని నింపాయి ఇదే ఉత్సాహంతో ముందు ముందు మేము మంచి కార్యక్రమాలు చేపడతామని వారియర్స్ యూత్ తెలియజేశారు కార్యక్రమంలో వారియర్స్ యూత్ అధ్యక్షులు వల్లమాల మహేందర్, ఉపాధ్యక్షులు బత్తిని నవీన్, ప్రధానకార్యదర్శి బత్తిని మహేష్, సంయుక్త కార్యదర్శి బత్తిని రాము, కోశాధికారి పైళ్ల చంద్రశేఖర్, మరియు యూత్ సభ్యులు బత్తిని హరికృష్ణ, అరూర్ మచ్చగిరి, పైళ్ల రాంబాబు, జినుకల శివ, కరుపోతుల రాజు, జులూరి కార్తిక్, కరుపోతుల మచ్చగిరి, జినుకల నాగరాజు, కారుపోతుల ప్రశంత్ మరియు ఇతర సభ్యులు పాల్గొన్నారు.

# కూటమి ప్రభుత్వం మహిళలకు సూపర్ న్యూస్




ఆంధ్రప్రదేశ్ లోని కూటమి ప్రభుత్వం మహిళలకు గుడ్ న్యూస్ చెప్పింది. కొత్త పథకం అమలుకు గ్రౌండ్ ప్రిపేర్ చేస్తుంది. ఉచితంగా యాభై వేల రూపాయలు ఇచ్చేందుకు సిద్ధమవుతుంది. చంద్రబాబు ఎప్పుడు అధికారంలోకి వచ్చినప్పటికీ మహిళలకు పథకాల అమలు విషయంలో ముందుంటారు. డ్వాక్రాసంఘాల ఏర్పాటు చేసిన మహిళలు ఆర్థికంగా నిలదొక్కుకునేలా గతంలోనే చేశారు. వారికి గ్యాస్ సిలిండర్లను పంపిణీ చేశారు. ఇప్పుడు తాజాగా వారికి స్వయం ఉపాధి పథకం అమలుచేస్తే వారు మరింత ఆర్థికంగా బలోపేతం అవుతారని భావించి చంద్రబాబు విశ్వసిస్తారు. పట్టణాలు, నగరాల్లో మహిళలకు ఆర్థిక చేయూతను అందించాలని ప్రభుత్వం నిర్ణయించింది.ఇందుకోసం పట్టణంలో ఉండే పేద మహిళల కోసం నూతనంగా ఎగ్ మార్ట్ లను ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది.

జిల్లాకు పది ఎగ్ మార్ట్ ల చొప్పున రాష్ట్రంలో 260 మార్ట్ లను ఏర్పాటు చేయడానికి ప్రణాళికను సిద్ధం చేసింది. నేషనల్ ఎగ్ కో ఆర్డినేషన్ కమిటీ నేతృత్వంలో ఒక్కొక్క ఎగ్ మార్ట్ కు యాభై వేల రూపాయలు ఉచితంగా ఇవ్వనుంది. ఇందుకోసం ఎంపికయిన మహిళలకు శిక్షణ కూడా ఇవ్వనుంది. ఈ యాభై వేల రూపాయలలో ముప్ఫయి ఐదు వేల రూపాయలతో ఎగ్ కార్ట్ ను ఏర్పాటు చేసుకోవాలి. మరో పదిహేను వేల విలువైన కోడిగుడ్లను సరఫరా చేస్తారు. గుడ్డు పౌష్టికాహారం కావడంతో వాటిని తినేందుకు కూడా అందరూ ఇష్టపడతారు.

**గుడ్డుతో వివిధ రకాల ఆహార పదార్థాలను...**

గుడ్డుతో వివిధ రకాల ఆహార పదార్థాలను తయారు చేసి విక్రయించుకునే వీలును పట్టణ పేదలకు కల్పించారు. వీరు యాభై వేల రూపాయలు తిరిగి చెల్లించాల్సిన అవసరం లేదు. ఎగ్ మార్ట్ లను జిల్లా కేంద్రాలతో పాటు రాష్ట్రంలోని ప్రధాన పట్టణాలు,

నగరాల్లో ఏర్పాటు చేసుకోవచ్చు. మెయిన్ రోడ్లలో, ముఖ్యమైన ప్రాంతాల్లో వీరికి ఎగ్ కార్ట్ పెట్టుకునేందుకు స్థానిక మున్సిపాలిటీలు, కార్పొరేషన్లు అనుమతులు మంజూరు చేస్తాయి. అయితే ఈ ఎగ్ మార్ట్ లు పెట్టుకోవాలంటే ముందుగా స్వీయ ధృవీకరణ పత్రాన్ని ఇవ్వాల్సి ఉంటుంది. పదిహేను అంశాలు ఇందులో ఉంటాయి. పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ ఆధ్వర్యంలో ఇప్పటి వరకూ ఎలాంటి ప్రభుత్వ సాయాన్ని నోచుకోని వారు ఈ ఎగ్ మార్ట్ ల కోసం దరఖాస్తు చేసుకోవచ్చంటున్నారు. ఈ నెలాఖరులోగా ప్రక్రియను పూర్తి చేసి ఎగ్ మార్ట్ లను మార్చి నుంచి ఏర్పాటు చేయడానికి అధికారులు రంగం సిద్ధం చేస్తున్నారు.

# ప్రమాదవశాత్తు గడ్డివాము దగ్ధం...

వెంటనే స్పందించి మంటలు అర్పిన అగ్నిమాపక సిబ్బంది.







**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్), ఫిబ్రవరి 08,** అశ్వాపురం: మండల కేంద్రంలోని కాలువ బజార్ కి చెందిన నాగనబోయిన శీను గడ్డివాము ఆదివారం ఉదయం ప్రమాదవశాత్తు నిప్పు అంటుకోవడంతో స్థానికులు యువకులు మంటలు ఆర్పేందుకు ప్రయత్నించారు. అయినప్పటికీ మంటలు అదుపులోకి రాకపోవడంతో మణుగూరు అగ్నిమాపక శాఖకు సమాచారం అందించగానే వెంటనే స్పందించి సకాలంలో సంఘటన స్థలానికి చేరుకొని మంటలను అదుపులోకి తీసుకురావడంతో పెను ప్రమాదం తప్పింది. గడ్డి వాము దగ్ధం కావడంతో రైతు శ్రీను కు సుమారు రూ.20వేల ఆస్తి నష్టం జరిగినట్టు స్థానికులు తెలిపారు.

# హత్య కేసులో నిందితుని అరెస్ట్.




**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్), ఫిబ్రవరి 08,** అశ్వాపురం చవిటిగూడెంలో ఆరవ తేదీ భాతిక విజయ్ ని మంచం కర్రతో కొట్టి హత్య చేసిన కేసులో అతని సోదరుడు బాతిక అరుణ్ ను ఈరోజు అరెస్టు చేయడం జరిగింది. ఈనెల ఆరవ తేదీ నిందితుని తల్లి బాధిక సత్యవతిని మృతుడు బాధిక విజయ్ మద్యపానం సేవించి వచ్చి విపరీతంగా కొట్టడంతో ఇద్దరి మధ్య గొడవ జరిగి అక్కడే ఉన్న మంచం కర్రతో కొట్టగా తీవ్ర గాయాల పాలై మణుగూరు ఆసుపత్రికి తీసుకువెళ్లగా అక్కడ మరణించినాడు అట్టి కేసులో నిందితుని ఈరోజు అరెస్టు చేసి రిమాండ్ కు తరలించారు.

# పాతర్లపాడు గ్రామం లో DYFI మహాసభ..



**సి.కె న్యూస్, చింతకాని ప్రతినిధి :** పాతర్లపాడు గ్రామం లో DYFI మహాసభ ను పులి శేఖర్ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది... అందులో భాగంగ గ్రామ ఎంటఱ కమిటీ నీ ఎన్నుకోవటం జరిగింది... ఈ కార్యక్రమం లొగ్రామ ఉప సర్పంచ్ దారెల్లి సురేష్ గారు, సీపీఎం మాజీ ఎంపీటీసీ కొండ్రు జానికిరామయ్య సిపిఎం నాగులవశీచ గ్రామ శాఖ కార్యదర్శి రౌతు అప్పారావు గారు,వ్యవసాయ కార్మిక మధిర డివిజన్ సభ్యులు పంగ గోపయ్య గ్రామ శాఖ సెక్రటరీ కాటబత్తిని వీరబాబు ,సీపీఎం సీనియర్ నాయకులు రామకోటయ్య మాజీ DYFI సభ్యులు దస్తగిరి రమ కోటి మండేపూడి రామారావు తదితరులు పాల్గొన్నారు.. సభ్యులు.... 1.వడ్డెబోయిన అశోక్ --అధ్యక్షులు 2.ఓబీనబోయిన హరీష్ ఉపాధ్యక్షులు 3.గార్లపాటి రమేష్ కార్యదర్శి 4.బత్తుల తిరుపతిరావు సహాయ కార్యదర్శి
5.ఉసికల దిలీప్ కోశాధికారి. గా ఎన్నుకోవడం జరిగింది.

# మహమ్మద్ యూసుఫ్ గారి పుత్రిక వివాహనికి హాజరైన మాజీ జడ్పీ చైర్మన్ బండ నరేందర్ రెడ్డి



**సి.కె న్యూస్ రిపోర్టర్ షేక్ అజీజ్** నక్కలపల్లి మహమ్మద్ యూసుఫ్ గారి పుత్రిక వివాహంలో హాజరై వధూవరులను ఆశీర్వదించిన గౌరవ జిల్లా మాజీ జడ్పీ చైర్మన్ బండ నరేందర్ రెడ్డి, సర్పంచ్ చీనేటి సత్తయ్య,మాజీ సర్పంచ్ ఈద నరసింహ, సింగిల్ విండో వైస్ చైర్మన్ బండ జగన్ మోహన్ రెడ్డి, బి.ఆర్.ఎస్ మండల ప్రచార కార్యదర్శి భాష పాక రవికుమార్,పోతురాజు, నాగేష్, మైనార్టీ నల్గొండ జిల్లా ప్రెసిడెంట్ ఆజాం మైనారిటీ నాయకులు షేక్ అజీజ్ ఎండి రషీద్ బంధుమిత్రులు వివాహ వేడుకల్లో పాల్గొన్నారు

CK NEWS చంద్ర కాంత్ తెలుగు దినపత్రిక

# మగవారికీ ఈస్ట్రోజన్

ఈస్ట్రోజన్ అనగానే అది స్త్రీ హార్మోన్ అనే గుర్తుకొస్తుంది. కానీ ఇది మగవారి ఆరోగ్యానికీ కీలకమే. మగ హార్మోన్ అని పిలుచుకునే టెస్టోస్టిరాన్ పురుషుల్లో ఎక్కువగా ఉండే మాట నిజమే అయినా.. కొద్దిమొత్తంలో ఈస్ట్రోజన్ కూడా ఉంటుంది. దీని మోతాదులు పడిపోతే ఎముకల పటుత్వం, మానసిక ధోరణి దగ్గరి నుంచి గుండె ఆరోగ్యం వరకూ అన్నీ అస్తవ్యస్తమవుతాయి తెలుసా?

ఆడవారిలో రజస్వల, రుతుస్రావం తీరుతెన్నుల్లో ఈస్ట్రోజన్ ముఖ్యమైన పాత్ర పోషిస్తుంది. ఇది మహిళల్లో కన్నా మగవారిలో తక్కువగా విడుదలవుతుంది. అరోమాటేజ్ అనే ఎంజైమ్ టెస్టోస్టిరాన్ హార్మోన్‌ను ఈస్ట్రోజన్‌గా మారుస్తుంది. స్వల్ప మోతాదుల్లోనే ఉన్నప్పటికీ మగవారిలో ఇది గణనీయమైన ప్రభావాన్నే చూపుతుంది. ఈస్ట్రోజన్ తగ్గిపోతే శారీరకంగా, మానసికంగానే కాదు.. శృంగార పరంగానూ చిక్కులు తెచ్చిపెడుతుంది. సాధారణంగా పురుషుల్లో ఈస్ట్రోజన్ మోతాదులు 10-40 పీజీ/ఎంఎల్ ఉంటే ఆరోగ్యకర స్థాయిలో ఉన్నట్టు భావిస్తారు. ఇవి తగ్గినా, పెరిగినా సమస్యలకు దారితీస్తుంది.

**పెరిగితే ఏమవుతుంది?**

మగవారిలో వయసు మీద పడుతున్నకొద్దీ టెస్టోస్టిరాన్ తగ్గుతూ వస్తుంటుంది. అదే సమయంలో ఈస్ట్రోజన్ పెరుగుతుంటుంది. చాలామందిలో ఇదేమీ ఇబ్బంది కలిగించదు. కానీ దీని మోతాదులు బాగా పెరిగితే కొన్ని సమస్యలు తెచ్చిపెడుతుంది.

వీర్యం ఉత్పత్తి కావటంలో ఈస్ట్రోజన్ కూడా పాలు పంచుకుంటుంది. ఇది తగ్గితే వీర్యం ఉత్పత్తి నెమ్మదిస్తుంది. నాణ్యత కూడా తగ్గుతుంది. ఫలితంగా సంతానం కలగటంలో ఇబ్బంది తలెత్తొచ్చు.

ఈస్ట్రోజన్ ఎక్కువైతే రొమ్ముకణజాలం మామూలు కన్నా ఎక్కువగా పెరగొచ్చు. దీంతో మగవారికి రొమ్ములు వచ్చినట్టు అనిపిస్తుంది. స్తంభనలోపం, కుంగుబాటు వంటి సమస్యలూ తలెత్తొచ్చు.

**తగ్గితే ఏమవుతుంది?**

ఈస్ట్రోజన్ తగ్గటం శృంగార జీవితం మీదా ప్రభావం చూపుతుంది. టెస్టోస్టిరాన్ శృంగారాసక్తిని కలిగించే మాట నిజమే అయినా ఈస్ట్రోజన్ రక్తనాళాలను ఆరోగ్యంగా ఉంచటం ద్వారా అంగ స్తంభనకు తోడ్పడుతుంది. అందుకే టెస్టోస్టిరాన్ మోతాదులు బాగానే ఉన్నా ఈస్ట్రోజన్ తగ్గితే శృంగారసక్తి తగ్గుతుంది. అంగం సరిగా స్తంభించకపోవటం, స్తంభించినా ఎక్కువసేపు కొనసాగకపోవటం ఇబ్బంది పెడతాయి. మూడ్, విషయగ్రహణ తీరు మారటం మరో సమస్య. ఈస్ట్రోజన్ తగ్గటం వల్ల తరచూ మూడ్ మారటం, చిరాకు, ఆందోళన, దిగులు, నిరాశ, ఏకాగ్రత కుదరకపోవటం వంటి లక్షణాలూ కనిపిస్తాయి.

ఈస్ట్రోజన్ తగ్గితే బొజ్జ పెరిగే ప్రమాదమూ ఉంది. దీంతో గుండెజబ్బులు తలెత్తే ముప్పు పెరుగుతుంది.

**జాగ్రత్తలు ఇవీ..**

ఈస్ట్రోజన్ హార్మోన్ మోతాదులు తక్కువ, ఎక్కువ కాకుండా ఆరోగ్యకర స్థాయిలో ఉంచుకోవటానికి కొన్ని జాగ్రత్తలు తీసుకోవటం మంచిది.

శరీరంలో కొవ్వు ఎక్కువ, తక్కువ కాకుండా చూసుకోవటం ముఖ్యం. అరోమాటేజ్ పనితీరు పాక్షికంగా కొవ్వు కణజాలంలో జరుగుతుంది. అందువల్ల కొవ్వు బాగా తగ్గినవారిలో దీని ఉత్పత్తి తగ్గుతుంది. అదే సమయంలో కొవ్వు ఎక్కువగా ఉన్నవారిలో ఈస్ట్రోజన్ ఉత్పత్తి పెరుగుతుంది కూడా. కాబట్టి కొవ్వు విషయంలో జాగ్రత్త అవసరం.

దీర్ఘకాలంగా పోషణలోపంతో ఇబ్బంది పడుతున్నట్టయితే టెస్టోస్టిరాన్, ఈస్ట్రోజన్ రెండూ పడిపోతాయి. అందువల్ల హార్మోన్ల ఉత్పత్తికి తోడ్పడే ఆరోగ్యకరమైన కొవ్వులు, ప్రొటీన్లు, విటమిన్లు విధిగా తీసుకోవాలి. జింక్, పొటాషియం, విటమిన్ డి పరోక్షంగా టెస్టోస్టిరాన్, ఈస్ట్రోజన్ ఉత్పత్తికి తోడ్పడతాయి.

క్రమం తప్పకుండా వ్యాయామం చేయటం హార్మోన్ల ఉత్పత్తికి తోడ్పడటం నిజమే. అయితే శరీరం కోలుకోవటానికి తగినంత సమయం ఇవ్వకుండా మరీ అతిగా వ్యాయామాలు చేస్తే టెస్టోస్టిరాన్, ఈస్ట్రోజన్ రెండింటి మోతాదులూ పడిపోయే ప్రమాదముంది.

కంటి నిండా నిద్రపోవటం, మానసిక ఒత్తిడిని తగ్గించుకోవటమూ ముఖ్యమే. ఎందుకంటే నిద్రలేమి, మానసిక ఒత్తిడితో కార్టిజాల్ హార్మోన్ మోతాదులు పెరుగుతాయి. ఇది లైంగిక హార్మోన్ల ఉత్పత్తికి అడ్డు తగులుతుంది. రాత్రిపూట రోజూ 7-8 గంటలు నిద్రించేలా చూసుకోవాలి. యోగా, ధ్యానం, ప్రాణాయామం వంటివి చేయాలి.

పురుషుల్లో ఈస్ట్రోజన్ తగ్గటం వల్ల తలెత్తే ప్రధాన సమస్య ఎముక క్షీణించటం. దీంతో ఎముకలు బలహీనపడి, పెళుసుబారతాయి. ఫలితంగా ఎముకలు చిన్న చిన్న దెబ్బలకే విరిగే ప్రమాదముంది.

# ఆరోగ్యానికి అమృతం లాంటి పండు



సపోటా యొక్క నిజమైన ఆరోగ్య ప్రయోజనాలు చాలామందికి ఇంకా తెలియవు. సపోటాను పచ్చిగా తినవచ్చు లేదా రసంగా తీసుకోవచ్చు. ప్రతిరోజూ ఆహారంలో సరైన మోతాదులో సపోటాను చేర్చుకుంటే, అనేక ఆరోగ్య సమస్యలను నియంత్రించుకోవచ్చు అని నిపుణులు చెబుతున్నారు. మన రోజువారీ ఆహారంలో సపోటాను చేర్చుకోవడం వల్ల శరీరానికి అవసరమైన అనేక పోషకాలు అందుతాయి. మనం సపోటాను సాధారణ పండుగానే తీసుకుంటాం. కానీ, సపోటా వల్ల కలిగే ఆరోగ్య ప్రయోజనాల గురించి చాలా మందికి తెలియకపోవచ్చు. పోషకాలతో నిండిన ఈ పండు మనకు చాలా సులభంగా దొరుకుతుంది. దుకాణాల్లోనే కాదు, చాలా ఇళ్లలో కూడా ఇది సాధారణంగా కనిపిస్తుంది. అయినప్పటికీ, సపోటా యొక్క నిజమైన ఆరోగ్య ప్రయోజనాలు చాలామందికి ఇంకా తెలియవు. సపోటాను పచ్చిగా తినవచ్చు లేదా రసంగా తీసుకోవచ్చు. ప్రతిరోజూ ఆహారంలో సరైన మోతాదులో సపోటాను చేర్చుకుంటే, అనేక ఆరోగ్య సమస్యలను నియంత్రించుకోవచ్చు అని నిపుణులు చెబుతున్నారు. మన రోజువారీ ఆహారంలో సపోటాను చేర్చుకోవడం వల్ల శరీరానికి అవసరమైన అనేక పోషకాలు అందుతాయి. ముఖ్యంగా ఇందులో ఫైబర్ అధికంగా ఉండటం వల్ల జీర్ణక్రియ మెరుగుపడుతుంది. వారానికి కనీసం మూడు సార్లు సపోటా తినడం వల్ల మలబద్ధకం సమస్యలు తగ్గుతాయి. జీర్ణ సంబంధిత ఇబ్బందులు ఉన్నవారికి ఇది చాలా ఉపయోగకరంగా ఉంటుంది. సపోటాలో పొటాషియం, మెగ్నీషియం వంటి ముఖ్యమైన ఖనిజాలు ఉన్నాయి. ఇవి రక్త ప్రసరణను మెరుగుపరచి గుండె ఆరోగ్యాన్ని కాపాడతాయి. గుండెపోటు ప్రమాదాన్ని తగ్గించడంలో కూడా ఇవి సహాయపడతాయని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు.కంటి సమస్యలు ఉన్నవారికి సపోటా మంచి ఆహారంగా పరిగణించబడుతుంది. ఇందులో ఉండే విటమిన్ ం కంటి చూపును మెరుగుపరుస్తుంది. అదేవిధంగా, విటమిన్ ఇ చర్మ సమస్యలను తగ్గించడంలో సహాయపడుతుంది. చర్మం మెరిసేలా ఉండేందుకు సపోటా తోడ్పడుతుంది. సపోటాలో విటమిన్ అ, యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. ఇవి శరీర రోగనిరోధక శక్తిని పెంచుతాయి. తరచూ అలసట, నీరసం అనుభవించే వారికి ఇది మంచి శక్తినిచ్చే పండు. రోజూ సపోటా తినడం వల్ల శరీరం ఉత్సాహంగా ఉంటుంది. నిపుణుల సూచనల

ప్రకారం, రోజుకు 1 నుంచి 2 మధ్యతరహా సపోటాలు తినవచ్చు. డయాబెటిస్ ఉన్నవారు కూడా పరిమిత మోతాదులో, వైద్యుల సలహాతో సపోటాను తీసుకోవచ్చు. మొత్తానికి, తక్కువ ఖర్చుతో సులభంగా లభించే సపోటా ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుంది. కాబట్టి, మీ రోజువారీ ఆహారంలో ఈ పోషక విలువల పండును తప్పక చేర్చుకోండి.

# తరచుగా తుమ్ములు వస్తున్నాయా?




రోజులో ఒక్కసారో రెండుసార్లో తుమ్మడం సాధారణ విషయమే. కానీ రోజూ, పదే పదే, ముఖ్యంగా ఉదయం లేచిన వెంటనే లేదా దుమ్ము, వాసన, చలి తగిలినప్పుడు తుమ్ములు వస్తుంటే చాలామంది ఆందోళన చెందుతుంటారు. నిజంగా తరచుగా తుమ్ములు రావడం బలహీనమైన రోగనిరోధక వ్యవస్థకు సంకేతమేనా? రోజులో ఒక్కసారో రెండుసార్లో తుమ్మడం సాధారణ విషయమే. కానీ రోజూ, పదే పదే, ముఖ్యంగా ఉదయం లేచిన వెంటనే లేదా దుమ్ము, వాసన, చలి తగిలినప్పుడు తుమ్ములు వస్తుంటే చాలామంది ఆందోళన చెందుతుంటారు. కొందరు ఒకేసారి అనేకసార్లు తుమ్ములు తుమ్ముతుంటారు. దీంతో వారిలో "నాకు రోగనిరోధక శక్తి (ఇమ్యూనిటీ) తగ్గిపోయిందా?" అనే సందేహం చాలామందిలో కలుగుతుంది. నిజంగా తరచుగా తుమ్ములు రావడం బలహీనమైన రోగనిరోధక వ్యవస్థకు సంకేతమేనా? నిపుణులు ఏమంటున్నారు? పూర్తి వివరాలు తెలుసుకుందాం. తుమ్ము అనేది మన శరీరంలోని ఒక సహజ రక్షణ చర్య. ముక్కులోకి దుమ్ము, అలెర్జీ కారకాలు, బ్యాక్టీరియా లేదా వైరస్‌లు ప్రవేశించినప్పుడు, వాటిని బయటకు పంపడానికి శరీరం తుమ్ము ద్వారా స్పందిస్తుంది. అంటే, తుమ్మడం అనేది శరీరం పనిచేస్తున్న సంకేతమే తప్ప, తప్పనిసరిగా బలహీనతకు గుర్తు కాదు. 1. అలెర్జీలు.. ఇదే అత్యంత సాధారణ కారణం. దుమ్ము, పుప్పొడి (పోలెన్), పెంపుడు జంతువుల వెంట్రుకలు, చలి గాలి, ఇవన్నీ తుమ్ములను ప్రేరేపిస్తాయి. 2. వాతావరణ మార్పులు.. ఒక్కసారిగా చలి నుంచి వేడికి లేదా వేడి నుంచి చలికి మారితే ముక్కులోని నరాలు స్పందించి తుమ్ములు వస్తాయి. 3. సైనసైటిస్ లేదా ముక్కు సమస్యలు.. సైనస్ ఇన్‌ఫెక్షన్, ముక్కులో వాపు ఉండటం వల్ల కూడా తుమ్ములు ఎక్కువవుతాయి. 4. వైరల్ ఇన్‌ఫెక్షన్లు.. జలుబు, ఫ్లూ మొదలైనవి ఉన్నప్పుడు తుమ్ములు సహజం. 5. కాలుష్యం, రసాయన వాసనలు.. పెర్ఫ్యూమ్స్, సిగరెట్ పొగ, కెమికల్స్ కూడా తుమ్ములకు కారణం కావచ్చు. నిపుణుల అభిప్రాయం ప్రకారం.

. ఇది కొంతవరకు నిజమే. తరచూ తుమ్మడం అనేది ఎక్కువగా అలెర్జీ లేదా పర్యావరణ కారణాల వల్లే జరుగుతుంది. బలహీనమైన ఇమ్యూనిటీ ఉన్నవారికి సాధారణంగా.. తరచూ జలుబులు, ఇన్‌ఫెక్షన్లు త్వరగా రావడం, గాయాలు మానడానికి ఎక్కువ సమయం పడటం, నిరంతర అలసట వంటి లక్షణాలు కనిపిస్తాయి.కేవలం తుమ్ములే ఉన్నాయంటే అది ఇమ్యూనిటీ తక్కువగా ఉందని చెప్పలేం. కానీ, తరచుగా తుమ్మడం, పునరావృత జలుబు, గొంతు నొప్పి, అలసట లేదా తరచుగా అనారోగ్యాలు రావడం బలహీనమైన రోగనిరోధక వ్యవస్థకు సంకేతాలు. రోగనిరోధక వ్యవస్థ బలహీనంగా ఉన్నప్పుడు, శరీరం బాహ్య అలెర్జీ కారకాలు, వైరస్లతో సమర్థవంతంగా పోరాడలేకపోతుంది. అందువల్ల, లక్షణాలు పదేపదే సంభవిస్తాయి.

## గార్డెన్‌లో ఉండే ఈ కూరగాయతో..

# క్యాన్సర్‌కు చెక్ పెట్టొచ్చు!



ముఖ్యంగా క్యాన్సర్ సమస్యతో ఎంతో మంది బాధ పడుతున్నారు. దీని కోసం వేలకు వేలు పెట్టి మందులను వాడుతుంటారు. కానీ, వాటి కన్నా మన గార్డెన్ లో ఉండే వాటితోనే ఈ ప్రాణాంతక సమస్యకు చెక్ పెట్టొచ్చు. ఈ మధ్య కాలంలో అందరూ ఎవరి పనుల్లో వాళ్లు బిజీగా గడుపుతున్నారు. అయితే, ఇదే సమయంలో సమయానికి ఫుడ్ కూడా సరిగా తినలేకపోతున్నారు. దీని వలన అనేక రకాల అనారోగ్య సమస్యలు వస్తున్నాయి. మన అందరి పెరట్లో పచ్చిమిర్చి మొక్క ఉంటుంది. అయితే, కొందరు దీనిని పక్కన పెట్టేస్తారు. మరి కొందరు అన్ని కూరల్లో వేసుకుని తింటారు. అయితే, సరైన విధంగా తీసుకుంటే ఇది మనకీ ఎంతో మేలు చేస్తుంది.పచ్చిమిర్చిలో మన శరీరానికి కావాల్సిన విటమిన్లు, పోషకాలు ఉంటాయి. ఇవి ఇమ్యూనిటీ పవర్ ను పెంచి అనారోగ్య సమస్యలు రాకుండా చేస్తాయి. జలుబు, దగ్గుతో ఇబ్బంది పడే వారికీ ఇది ఎంతో మేలు చేస్తుంది.అంతేకాదు, ఇవి శరీరంలో ఉండే హానికరమైన బ్యాక్టీరియాను కూడా తొలగిస్తుంది. దీనివల్ల క్యాన్సర్ వంటి ప్రాణాంతక సమస్యలు కూడా రాకుండా ఉంటాయని నిపుణులు కూడా చెబుతున్నారు. ఈ మిర్చిలో ఉండే ఫైబర్ తిన్న ఫుడ్ ను జీర్ణం చేస్తుంది. అలాగే, కడుపు ఉబ్బరం వంటి సమస్యలు కూడా రావు. ఇది అన్ని కూరగాయల్లో చిన్నది కానీ, దాని లాభాలను చూసి అందరూ ఆశ్చర్యపోవాల్సిందే. ఇతర అనారోగ్య సమస్యలతో బాధపడుతున్నట్లయితే మీరు వైద్యున్ని సంప్రదించి తీసుకోవడం మంచిది.ఐ

# పసుపులో ఆ రెండు కలిపితేనే అది పవర్ ఫుల్



పసుపును మనం సహజమైన యాంటీబయాటిక్ అని, గొప్ప యాంటీ ఇన్‌ఫ్లమేటరీ అని నమ్ముతాం. కానీ, హైదరాబాద్‌కు చెందిన ప్రముఖ చర్మవ్యాధి నిపుణురాలు డాక్టర్ పూజా రెడ్డి వెల్లడించిన వివరాల ప్రకారం.. మనం పసుపును విడిగా తీసుకుంటే అందులోని ప్రయోజనాలు శరీరానికి 1% కూడా అందవు. పసుపులోని ప్రధాన సమ్మేళనమైన 'కర్కుమిన్'ను గ్రహించే శక్తి మన శరీరానికి చాలా తక్కువగా ఉండటమే దీనికి కారణం. మనం పసుపు తిన్న వెంటనే మన కాలేయం (ఒతిలవతీ) దానిని రక్తంలోకి చేరకముందే విచ్ఛిన్నం చేసి బయటకు పంపిస్తుంది. పసుపు తన పూర్తి స్థాయి ప్రభావాన్ని చూపించాలంటే దానికి తోడుగా కొన్ని పదార్థాలు అవసరమని సైన్స్ చెబుతోంది. డాక్టర్ పూజా రెడ్డి తన ఇన్‌స్టాగ్రామ్ వీడియోలో పసుపు గ్రహణశక్తిని పెంచే మార్గాలను వివరించారు. మన అమ్మమ్మల కాలం నాటి పసుపు, మిరియాల పొడి నెయ్యి కాంబినేషన్ వెనుక ఉన్న అసలు రహస్యం ఇప్పుడు ఆధునిక వైద్య పరిశోధనల్లో కూడా నిరూపితమైంది. కేవలం ఒక చిటికెడు మిరియాల పొడి చేర్చడం వల్ల పసుపు పనితీరు 20 రెట్లు పెరుగుతుందని ఆమె చెబుతున్నారు. ఆ వివరాలేంటో ఇప్పుడు చూద్దాం. మిరియాల పొడి : పసుపును మిరియాల పొడితో కలిపి తీసుకుంటే, శరీరంలో దాని గ్రహణశక్తి ఏకంగా 100 శాతం పెరుగుతుంది. మిరియాల్లో ఉండే 'పైపెరిన్' అనే పదార్థం, లివర్ కర్కుమిన్‌ను విచ్ఛిన్నం చేయకుండా అడ్డుకుంటుంది. దీనివల్ల పసుపు నేరుగా రక్తంలోకి ప్రవేశిస్తుంది. కొవ్వు పదార్థాలు : కర్కుమిన్ నీటిలో కరగదు, కేవలం కొవ్వులో మాత్రమే కరుగుతుంది. కాబట్టి పసుపును నెయ్యి లేదా కొబ్బరి నూనె వంటి ఆరోగ్యకరమైన కొవ్వులతో కలిపి తీసుకున్నప్పుడు మాత్రమే అది శరీరానికి అందుతుంది.ప్రాచీన విజ్ఞానం: అందుకే మన పెద్దలు పసుపును కూరల్లో నూనెతో వేయించడం లేదా పాలలో నెయ్యి, మిరియాల పొడి వేసి ఇచ్చేవారు. ఈ మూడు కలిసినప్పుడు అది ఒక శక్తివంతమైన ఔషధంగా మారుతుంది. ఇకపై పసుపు పాలు తాగినా లేదా కూరల్లో వాడినా, అందులో ఒక చిటికెడు మిరియాల పొడి కొద్దిగా నెయ్యి ఉండేలా చూసుకోండి.

CK NEWS చంద్రకాంత్
తెలుగు దినపత్రిక
సోమవారం | తెలంగాణ
9 ఫిబ్రవరి 2026
cknews@gmail.com

Follow: @cknews

# సొంత సంపాదన : ఈ టాలీవుడ్ హీరోల ఆస్తి ఎన్ని కోట్లంటే?



టాలీవుడ్ హీరోలు అంటే కేవలం వెండితెరపై మెరిసే నటులే కాదు, వారు పక్కా బిజినెస్ మైండ్ ఉన్న సంపన్న వ్యక్తులు కూడా. సినిమాల ద్వారా వచ్చే రెమ్యూనరేషన్‌తో పాటు రియల్ ఎస్టేట్, స్టూడియోలు, బ్రాండ్ ఎండార్స్‌మెంట్స్ మరియు సొంత వ్యాపారాల ద్వారా వీరు భారీగా ఆర్జిస్తున్నారు. మన అభిమాన హీరోల సంపాదన ఏ స్థాయిలో ఉంది? బాక్సాఫీస్ వద్దే కాకుండా ఆస్తుల విషయంలోనూ ఎవరెవరు ఏ స్థానాల్లో ఉన్నారో తెలుసుకోవాలనే ఆసక్తి ప్రతి అభిమానికి ఉంటుంది. ఆ వివరాలు ఇప్పుడు చూద్దాం.

**అగ్రస్థానంలో సీనియర్ స్టార్స్:**

టాలీవుడ్‌లో అత్యధిక ఆస్తులు కలిగిన హీరోల జాబితాలో కింగ్ నాగార్జున అగ్రస్థానంలో నిలుస్తారు. అన్నపూర్ణ స్టూడియోస్, కన్వెన్షన్ సెంటర్లు , ఇతర వ్యాపారాల ద్వారా ఆయన ఆస్తి సుమారు రూ. 800 నుండి 900 కోట్ల వరకు ఉంటుందని అంచనా. ఇక మెగాస్టార్ చిరంజీవి సుమారు రూ. 650 నుండి 700 కోట్ల ఆస్తులతో రెండో స్థానంలో ఉన్నారు. దశాబ్దాలుగా ఇండస్ట్రీని ఏలుతున్న ఈ సీనియర్ హీరోలు కేవలం సినిమాల ద్వారానే కాకుండా, తెలివైన పెట్టుబడులతో తమ సామ్రాజ్యాన్ని నిర్మించుకున్నారు. వారి వెనకే విక్టరీ వెంకటేష్ (రూ. 120-150 కోట్లు), నందమూరి బాలకృష్ణ (రూ. 100-120 కోట్లు) కూడా భారీ స్థిరాస్తులతో కొనసాగుతున్నారు.

**గ్లోబల్ స్టార్స్ మరియు యువ హీరోల జోరు:**

ప్రస్తుత తరం హీరోల్లో మహేష్ బాబు, అల్లు అర్జున్, రామ్ చరణ్ మరియు ప్రభాస్ పోటాపోటీగా ఉన్నారు. మహేష్ బాబు తన సినిమాలతో పాటు ఏఎంబీ సినిమాస్, పలు బ్రాండ్ యాడ్స్ ద్వారా రూ. 350 నుండి 400 కోట్ల ఆస్తిని కలిగి ఉన్నారు. ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ రూ. 350-370 కోట్లు, గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ రూ. 350 కోట్లు, మరియు పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ కూడా దాదాపు రూ. 350 కోట్ల మేర ఆస్తులు కలిగి ఉన్నట్లు సమాచారం. ఈ హీరోలు ఒక్కో సినిమాకు తీసుకునే భారీ రెమ్యూనరేషన్ వారి ఆస్తుల పెరుగుదలకు ప్రధాన కారణం అవుతోంది.

**మాస్ హీరోల ఆర్థిక సామ్రాజ్యం:**

మాస్ హీరోలుగా పేరు తెచ్చుకున్న జూనియర్ ఎన్టీఆర్ మరియు పవన్ కళ్యాణ్ కూడా ఆర్థికంగా బలంగానే ఉన్నారు. తారక్ ఆస్తి విలువ సుమారు రూ. 250 నుండి 300 కోట్ల వరకు ఉండగా, జనసేనాని పవన్ కళ్యాణ్ ఆస్తుల విలువ రూ. 200 నుండి 250 కోట్ల మధ్య ఉంటుందని అంచనా. వీరు కేవలం నటులుగానే కాకుండా వివిధ సామాజిక, రాజకీయ కార్యక్రమాల్లో యాక్టివ్‌గా ఉంటూనే, తమ సంపాదనను పక్కాగా ప్లాన్ చేసుకుంటున్నారు. మొత్తానికి టాలీవుడ్ స్టార్స్ బాక్సాఫీస్ కలెక్షన్ల రేసులోనే కాదు, వ్యక్తిగత ఆస్తుల విషయంలో కూడా రికార్డులు సృష్టిస్తున్నారు. ఈ గణాంకాలను చూస్తుంటే టాలీవుడ్ హీరోలు కేవలం నటనకే పరిమితం కాకుండా, ఒక పక్కా వ్యూహంతో తమ ఆర్థిక భవిష్యత్తును నిర్మించుకుంటున్నారని అర్థమవుతోంది.



నభా నటేష్ బ్లూ డ్రీమ్స్ మీకు నిద్రలేని రాత్రులను అందిస్తాయి



పింక్ సాక్షి మాలిక్ సాఫ్ట్ గ్లామ్ మూమెంట్‌లో అందంగా ఉంది

## ఈ సారి సంక్రాంతి 'పవర్' ప్యాక్ అయిపోద్దా?



పవర్‌స్టార్ పవన్ కళ్యాణ్.. ఓ పక్క రాజకీయాల్లో బిజీ బిజీగా గడిపేస్తూనే వరుస సినిమాలతో ప్రేక్షకుల్ని, అభిమానుల్ని అలరిస్తున్నారు. అబిమానుల కోరిక మేరకు మళ్లీ సినిమాల్లో నటించడం మొదలు పెట్టిన పవన్ కళ్యాణ్ వరుసగా క్రేజీ సినిమాలతో అభిమానుల్ని సర్‌ప్రైజ్ చేస్తూ వస్తున్నారు. గత ఏడాది హై వోల్టేజ్ యాక్షన్ డ్రామా -ఓజీ-తో ప్రేక్షకుల ముందుకొచ్చిన పవన్ ఈ సినిమాతో ఫ్యాన్స్ ఆకలి తీర్చారు. కొంత కాలంగా పవన్ మార్కు యాక్షన్ కోసం ఎదురు చూస్తున్న అభిమానులకు -ఓజీ-తో ఫుల్ మీల్స్ పెట్టారు. బాక్సాపీస్ వద్ద కాసుల వర్షం కురిపించారు. అదే ఊపుతో..అదే జోష్‌తో మార్చిలో -ఉస్తాద్ భగత్ సింగ్-తో రాబోతున్నాడు. పవర్ ఫుల్ పోలీస్ ఆఫీసర్ క్యారెక్టర్‌లో పవన్ నటిస్తున్న మూవీ ఇది. తమిళ స్టార్ హీరో విజయ్ నటించిన బ్లాక్ బస్టర్ హిట్ -తేరీ-కిది రీమేక్. కానీ కాదని డైరెక్టర్ వాదిస్తున్నాడు. కారణం తెలుగు మూవీ -భగవంత్ కేసరి-ని మార్చి -జన నాయగన్-గా మార్పులు చేసి తీసినట్టుగానే ఈ మూవీని కూడా -తేరీ-లో మార్పులు చేసి తీసినట్టుగా తెలుస్తోంది. శ్రీలీల, రాశీఖన్నా హీరోయిన్‌లుగా నటిస్తున్న ఈ మూవీపై అంచనాలు భారీగానే ఉన్నాయి. ఇప్పటికే ప్రచార చిత్రాలతో అంచనాల్ని పెంచేసిన ఈ మూవీని మార్చి 26న భారీ స్థాయిలో ప్రేక్షకుల ముందుకు తీసుకురాబోతున్నారు. ఇది ఉంటే మరో మూవీని కూడా పవన్ రాకెట్ స్పీడుతో పట్టాలెక్కించడానికి రెడీ అవుతున్నారు. సురేందర్‌రెడ్డి డైరెక్షన్‌లో రామ్ తాళ్లూరి ఈ భారీ ప్రాజెక్ట్‌ని పట్టాలెక్కించబోతున్నారు. వక్కంతం వంశీ స్టోరీ, స్క్రీన్‌ప్లే అందిస్తున్నాడు. చాలా కాలంగా పెండింగ్‌లో ఉన్న ఈ మూవీ ఫైనల్‌గా సెట్‌సపైకి రాబోతోంది. ఉగాది సందర్భంగా ఈ మూవీ రెగ్యులర్ షూటింగ్ ప్రారంభించాలని ప్లాన్ చేస్తున్నారు. అయితే ఈ మూవీని 2027 సంక్రాంతి బరిలో నిలపాలని డైరెక్టర్ సురేందర్ రెడ్డి ప్లాన్ చేస్తున్నాడట. ఏకంగా డేట్‌ని కూడా టీమ్ ఫైనల్ చేసినట్టుగా చెబుతున్నారు. వచ్చే ఏడాది జనవరి 12న రిలీజ్ చేయాలని రిలీజ్ డేట్‌ని కూడా ఫైనల్ చేసినట్టుగా ఇన్ సైడ్ టాక్. ప్రస్తుతం ఈ ప్రాజెక్ట్‌కు సంబంధించిన స్క్రిప్ట్ వర్క్ జరుగుతోంది. అనుకున్న వన్నీ అనుకున్నట్టుగా జరిగితే సంక్రాంతికి బరిలోకి దిగాలని ప్లాన్ చేసుకుంటున్నారు. గత కొంత కాలంగా సురేందర్‌రెడ్డి, వక్కంతం వంశీ సరైన సక్సెస్ కోసం చూస్తున్నారు. పవన్ ప్రాజెక్ట్‌తో పవర్ ప్యాక్డ్ కంబ్యాక్ ఇవ్వాలని భావిస్తున్నారట. సురేందర్‌రెడ్డి, వక్కంతం వంశీల కాంబినేషన్‌లో ఇప్పటి వరకు ఐదు సూపర్ హిట్ సినిమాలొచ్చాయి. మళ్లీ ఆ మ్యాజిక్‌ని ఈ మూవీతో రిపీట్ చేయాలని పక్కాగా ప్లాన్ చేసుకుంటున్నారట. సురేందర్‌రెడ్డి స్టైల్ యాక్షన్.. పవన్ మార్కు మాస్ ఎలిమెంట్స్ కలిస్తే 2027 సంక్రాంతి ఫుల్‌మాస్ ఫెస్టివెల్ అవ్వడం ఖాయమని అంతా అంటున్నారు.